నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | మార్చి 09, 2025 | www.navatelangana.com

ఈస్ట్‌జోన్ డీసీపీగా అంకిత్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి



వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్‌జోన్ నూతన డీసీపీగా అంకిత్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. శనివారం ఈమేరకు ఆయన ప్రస్తుత డీసీపీ రవీందర్ నుండి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు అంకిత్ కుమార్‌కు పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.

మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

- కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషం.
- మరుపురాని మహిళా దినోత్సవం
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



నవతెలంగాణ-సంగెం

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ మహిళల అభివృద్ధికి పూలబాట వేస్తుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శాంతి మహిళా సమాఖ్య భవనంలో సంగెం, గీసుగొండ మండలాలకు చెందిన కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో భూమి కోల్పోయిన రైతు కుటుంబాల మహిళలకు ఉపాధి కల్పనలో భాగంగా కుట్టు శిక్షణ ఇప్పించే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి ప్రారంభించారు. మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి, మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళా దినోత్సవం సందర్భంగా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ మహిళా దినోత్సవం ఎల్లప్పుడూ గుర్తుండిపోయే విధంగా మహిళల అభ్యున్నతికి ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తలపెట్టిన ఈకార్యక్రమంలో పాల్గొనడం మరుపురానిదన్నారు. సంగెం, గీసుగొండ మండలాల పరిధిలోని 18 నుండి 35 సంవత్సరంల లోపు వయసు వయసుగల మహిళలు అర్హులని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.మహిళలు వ్యాపారవేత్తలుగా, ఎంటర్ప్రెనూర్‌గా, బిజినెస్ ఉమెం గా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, త్వరలోనే ఉమెన్ ఎంపవర్‌మెంట్‌కు సంబంధించి స్మాల్ స్కేల్ ఇండస్ట్రీని ఏర్పాటు చేయబోతున్నామనిన్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌డీవో కౌసల్యాదేవి, అడిషనల్ డీఆర్‌డీవో రేణుకాదేవి, ఎంపీడీవో రవీందర్, తహసిల్దార్ రాజ్ కుమార్, రియాజుద్దీన్, రెండు మండలాల మహిళా సమాఖ్య అధ్యక్షురాల్లు కళ్యాణి, కవిత, డీపీఎం అనిత, ఏపీఎం కిషన్, సురేష్, సీసీలు కుమారస్వామి, ఏలియా, కృష్ణమూర్తి, సురేష్ కృష్ణ శివరాజ్, సుజాత, మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి, మాజీ జడ్పీటీసీ గుగులోతు వీరమ్మ కవిత, రాధిక, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి



అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మండల పరిధిలోని జమాలపురం గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గుపోసి భూమిపూజ చేశారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజుకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ సత్య శారదా దేవితో పాటు మహిళా అధికారులను, మహిళలను సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చేందుకు ఇళ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందజేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమఫలాలు అందిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం లబ్దిదారులకు రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందనుందని, ఈ నిధులను నాలుగు విడతల్లో ప్రభుత్వం అకౌంట్‌లో జమ చేస్తామని తెలిపారు. ఇంటి నిర్మాణం స్థలం కలిగి ఉన్న కుటుంబాలకు మొదటి విడతలో అందజేస్తామన్నారు. ప్రాధాన్యత క్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజురుచేస్తామని ఇండ్ల కోసం ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జడ్పీ సీఈఓ రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, గ్రామపార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య, అధికారులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రావుపల్లెలో ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే భూమిపూజ

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మండలం కేంద్రం లోని వెంకట్రావు పల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ సత్యా శారదాదేవి శనివారం ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ దినోత్సవం సందర్భంగా కలెక్టర్, అధికారులను, మహిళలను సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ సొంతింటి కల సహకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారని, ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ఇళ్ల నిర్మాణానికి, మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యరాణి, స్థానిక రెవెన్యూ పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి శేఖర్‌రావు మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మైనారిటీ జిల్లా నాయకులు ఎండీ.చోటు, పోషాల వెంకన్న, యూత్ నాయకులు కుల్ల యాకాంతం, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలి

- సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి బషీర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



మహిళలకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో రాణించేందుకు ప్రభుత్వం తగిన చేయూతనివ్వాలని సీపీఐ(ఎం) కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి ఎండీ బషీర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం 13వ డివిజన్ ఎంహెచ్ నగర్‌లో జరిగిన వేడుకలకు బషీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో, దేశంలో ప్రతిరోజు నిత్యం ఏదో ఒక ప్రాంతంలో మహిళలపై లైంగిక దాడులు, హత్యలు జరుగుతున్నాయని వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు పూర్తిస్థాయిలో అమలయ్యేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాలు ధార రమాదేవి, ఉడుత సుజాత, కోడూరు రజిత, సునీత, కవిత, సరోజన, లక్ష్మీ పద్మ, కళ్యాణి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో ఎమ్మెల్సీ బెర్త్ ఎవరిది..?

- సత్యవతి, 'ఎర్రబెల్లి'లో ఎవరికి దక్కేనో..

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:

బీఆర్ఎస్‌లో ఎమ్మెల్సీ పదవీ కోసం ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఇద్దరు నేతలు పోటీపడుతుండడం ఆసక్తికరంగా మారింది. ఈనెల 29వ తేదీన పదవీ కాలం ముగుస్తున్న విప్ సత్యవతి రాథోడ్ మరోసారి ఎమ్మెల్సీ పదవీని ఆశిస్తున్న విషయం విధితమే. ఇదిలావుంటే జిల్లాకు చెందిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సైతం ఎమ్మెల్సీ పదవీ కోసం పట్టుపడుతుండడం గమనార్హం. ఇద్దరు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నేతలు కావడం విశేషం. బీఆర్ఎస్ అధికారంలో వున్న సందర్భంలో వీరిద్దరూ మంత్రులుగా కొనసాగిన విషయం విధితమే. వారిద్దరే నేడు మళ్లీ పార్టీ పరంగా ఎమ్మెల్సీ పదవీని ఆశిస్తుండడంతో వీరిద్దరిలో ఎమ్మెల్సీ పదవీ ఎవరికి దక్కుతుందో అన్న చర్చ సర్వత్రా జరుగుతుంది.

ఇద్దరూ విధేయులే..

బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యేల సంఖ్యాపరంగా ఒకే ఒక్క ఎమ్మెల్సీ బెర్త్ దక్కే ఛాన్స్ వుంది. ప్రస్తుత ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్‌కు పదవీ కాలం ముగుస్తున్న తరుణంలో శాసనమండలిలో విప్‌గా నియమించారు. దీంతో మరోసారి సత్యవతికి ఎమ్మెల్సీ అవకాశం దక్కుతుందన్న చర్చ పార్టీలో జరిగింది. తీరా ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యాక మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సైతం సీరియస్‌గా ప్రయత్నాలు ముమ్మరం చేయడం పార్టీలో చర్చకు దారితీసింది. పార్టీ నాయకత్వానికి వీరిద్దరూ విధేయులే కావడంతో ఎవరికి ఎమ్మెల్సీ పదవీని ఇస్తారనే విషయం ఆసక్తికరంగా మారింది. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఎమ్మెల్సీగా వుండి మంత్రిగా వ్యవహరించారు. ఎస్టీ లంబాడ సామాజిక వర్గానికి చెందిన సత్యవతి పార్టీకి విధేయురాలిగా వున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గత శాసనసభ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. నాటి నుండి పార్టీలోనే కొనసాగుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తనను టార్గెట్ చేసుకొని మరీ ఓడించారన్న అభిప్రాయంలో 'ఎర్రబెల్లి' వున్నారు. ఈక్రమంలో ఈసారి ఎమ్మెల్సీ పదవీని ప్రస్తుత రాజకీయాల నేపథ్యంలో తనకవసరమని ఆయన కోరుతున్నట్లు సమాచారం.





సత్యవతి, 'ఎర్రబెల్లి' మధ్య పోటాపోటీ..

ఎమ్మెల్సీ పదవీ విషయంలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావులు ముఖాముఖిగా పోటీపడుతుండడంతో బీఆర్ఎస్ నాయకత్వం వీరిద్దరిలో ఎవరికి అవకాశమిస్తుందోనన్న చర్చ సాగుతుంది. 'ఎర్రబెల్లి', సత్యవతి రాథోడ్‌లు ఇద్దరూ పార్టీకి విధేయులుగా కొనసాగుతుండడంతో పార్టీ నాయకత్వం ఎవరికి అవకాశమిస్తుందనే విషయంలో పార్టీ వర్గాలు మల్లగుల్లాలు పడుతున్నాయి.

ఎమ్మెల్సీ బెర్త్‌కు 'ఎర్రబెల్లి' కుస్తీ..

ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో మాజీ మంత్రులు కడియం శ్రీహరి, ఎర్రబెల్లి దయాకర్‌రావులకు ప్రత్యేక స్థానముంది. ఇద్దరు ఏ పార్టీలో వున్నా క్రియాశీలక పాత్ర పోషించారు. ఇందులో 'కడియం' ఎక్కువసార్లు, ఎక్కువ కాలం మంత్రిగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో చక్రం తిప్పారు. ఆఅవకాశం 'ఎర్రబెల్లి'కి దక్కలేదు. టిఆర్ఎస్‌లో చేరాకనే 'ఎర్రబెల్లి' మంత్రి కాగలిగారు. ఇద్దరు మంత్రులుగా, ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. 'కడియం' ఎమ్మెల్సీగా కూడా పనిచేశారు. ఇప్పటి వరకు 'ఎర్రబెల్లి'కి ఎమ్మెల్సీ ఛాన్స్ రాలేదు. ఈసారి ఎమ్మెల్సీ కావాలన్న కృతనిశ్చయంతో 'ఎర్రబెల్లి' వున్నట్లు సమాచారం. దీంతో సత్యవతి రాథోడ్‌కు 'ఎర్రబెల్లి' గట్టిపోటీగా నిలిచారు. ఎమ్మెల్సీగా ఎన్నికై 'కడియం'తో సమానం కావడానికి 'ఎర్రబెల్లి' తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. ఏదేమైనా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం వీరిద్దరిలో ఎవరికి అవకాశమిస్తుందో వేచి చూడాలి.

'కుడా'లో నిర్లక్ష్యం

- మాస్టర్‌ప్లాన్ మాయాజాలం
- పట్టించుకోని చైర్మెన్
- అధికారులది ఎవరి దారి వారిదే..



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మాస్టర్‌ప్లాన్ మాయాజాలం ఎవరికీ అర్థం కాని పరిస్థితిలో ఉంది. మాస్టర్‌ప్లాన్ పీడీఎఫ్ ఫైల్ స్పష్టంగా కనిపించదు. దీనిపై 'కుడా' అధికారులను ఎవరిని సంప్రదించినా.. దాటవేత ధోరణి తప్పా విషయం చెప్పరు. మాస్టర్‌ప్లాన్ హార్డ్ కాపీ అడిగినా ఇవ్వరు. వెబ్‌సైట్‌లో చూసుకోండని బదులిస్తారు. వెబ్‌సైట్‌లో అది నగరవాసులకు స్పష్టంగా కనిపించదు. 'కుడా' మాస్టర్‌ప్లాన్ 2041కు మున్సిపల్ శాఖ 2018లో ఆమోదించినా, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడానికి చాలా ఏండ్లు పట్టింది. 2024 నవంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్‌ప్లాన్‌ను ఆమోదించింది. దాన్ని అందుబాటులోకి తీసుకురావడంలో 'కుడా' అధికారులు విఫలమయ్యారు. మాస్టర్‌ప్లాన్ పీడీఎఫ్ ఫైల్ అస్పష్టంగా మసకమసకగానే కనిపిస్తోంది. 'కుడా' పరిధిలో 1,805 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం వుంది. 181 రెవెన్యూ గ్రామాలున్నాయి. 2018లో మాస్టర్‌ప్లాన్ 2041ని నోటిపై చేసి 90 రోజులపాటు అభ్యంతరాలు వ్యక్తం చేసుకునే సౌలభ్యం కల్పించారు.

కెఎంఎల్ ఫైల్‌లో మాస్టర్‌ప్లాన్ ఏదీ..?

'కుడా' మాస్టర్ ప్లాన్ 2041ను కెఎంఎల్ ఫైల్‌లో నిక్షిప్తం చేసి వెబ్‌సైట్‌లో పెట్టాల్సి వున్నా అధికారులు ఉద్దేశపూర్వకంగానే పెట్టడం లేదన్న విమర్శలున్నాయి. మాస్టర్‌ప్లాన్‌ను కెఎంఎల్ ఫైల్‌లో పెడితే రోడ్లు, జోన్‌లు, నగరవాసులు తమ లొకాలిటీని స్పష్టంగా చూసుకునే అవకాశం వుంటుంది. మాస్టర్‌ప్లాన్ 2041ను బుక్ రూపంలో నగరవాసులకు అందుబాటులో వుంచాల్సి వున్నా, ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోలేదు. ఎవరినడిగినా వెబ్‌సైట్‌లో వుంది చూసుకోమంటారు. వెబ్‌సైట్‌లో ఓపెన్ కావడం లేదంటే సర్వర్‌లో సాంకేతిక సమస్యలున్నాయి.. పది రోజుల్లో ఓపెన్ అవుతుందని బదులివ్వడం పరిపాటిగా మారింది.

మాస్టర్‌ప్లాన్ బహిర్గతం చేయరెందుకు..?

'కుడా' అధికారులు మాస్టర్‌ప్లాన్ 2041ని ఎందుకు బహిర్గతం చేయడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మాస్టర్‌ప్లాన్‌పై నగరవాసులకు అవగాహన లేకుండా చేయడం వెనుక రోడ్లు, జోన్‌లలో పరిపరి విధాలుగా మార్పులు చేసుకోవడానికి 'కుడా' అధికారులు లోపాయికారిరీగా ఈ వైఖరిని అవలంభిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. నగరవాసులకు మాస్టర్‌ప్లాన్‌ను హార్డ్ కాపీగాగాని, వెబ్‌సైట్‌లోగాని అందుబాటులో లేకుండా చేసి, సరిగ్గా స్పష్టంగా కనిపించకుండా చేసి అంతర్గతంగా అక్రమాలకు పాల్పడుతున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఇందులో 'కుడా' అధికారులతోపాటు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాత్ర వున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అవగాహన కల్పించడంలో అధికారుల వైఫల్యం

మాస్టర్‌ప్లాన్ 2041పై నగరవాసుల్లో అవగాహన కల్పించడంలో 'కుడా' అధికారులు వైఫల్యం చెందారు. 'కుడా' అధికారులు ఒక్కొక్కరూ ఒక్కో తీరుగా ప్రవర్తించడంతో నగరవాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మాస్టర్‌ప్లాన్ విషయంలో సమాచారం ఇవ్వడంలోనూ 'కుడా' అధికారులు వైఖరిపై ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు సైతం తీవ్ర అసంతృప్తితో వున్నారు.

పట్టించుకోని చైర్మెన్

మాస్టర్‌ప్లాన్ 2041 విషయంలో నగరవాసులు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఎవరు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా 'కుడా' చైర్మెన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. చైర్మెన్‌గా ఏడాది కాలం పూర్తి చేసుకున్నా 'ఇనగాల'కు 'కుడా'పై అవగాహన లేకుండాపోయిందా ? లేక 'కుడా' అధికారులు చైర్మెన్‌కు ఏ విషయం తెలియకుండా చేస్తున్నారా ? అనేది చర్చనీయాంశంగా మారింది.

పాలకవర్గమేదీ..?

'కుడా'కు చైర్మెన్‌ను నియమించి ఏడాది పూర్తయినా, ఇప్పటికీ పూర్తిస్థాయి పాలకవర్గాన్ని నియమించడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దీంతో 'కుడా'లో అధికారులు ఆడింది ఆట, పాడింది పాటగా మారింది. పాలకవర్గం లేకపోవడంతో చైర్మెన్‌కు ఎదురే లేకుండా పోయింది. వైస్ చైర్‌పర్సన్‌గా వున్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖడే దృష్టికి మాస్టర్‌ప్లాన్ విషయంలో ఫిర్యాదులు వెళ్లినా పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. ఏదేమైనా 'కుడా' మాస్టర్‌ప్లాన్ ఒక మాయాజాలంగా మారిందని, నగరవాసులకు సమాచారం బహిర్గతం చేయకుండా అయోమయంలో వుంచి అధికారులు తామనుకున్న పనులు చక్కదిద్దుకుంటున్నారన్న విమర్శలున్నాయి. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించకపోతే క్షేత్రస్థాయిలో తీవ్ర నష్టం జరిగే ప్రమాదం లేకపోలేదు.



కాజీపేట జంక్షన్‌ను రైల్వే డివిజన్‌గా అప్‌గ్రేడ్ చేయాలి

- కేంద్ర రైల్వే శాఖామంత్రి అశ్వినివైష్ణవ్‌కు ఎంపీ కావ్య వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర పర్యటన నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న కేంద్రమంత్రిని రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ ధనసరి అనసూయ సీతక్కలతో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. దక్షిణ భారతదేశానికి ముఖ్య కూడలిగా ఉన్న కాజీపేట జంక్షన్‌కు రైల్వే డివిజన్‌గా అప్‌గ్రేడ్ చేయాలని కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. తెలంగాణ పర్యటన నేపథ్యంలో శనివారం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న కేంద్రమంత్రిని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కాజీపేట జంక్షన్‌ను రైల్వే డివిజన్‌గా అప్‌గ్రేడ్ చేయాలని వినతిపత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. నష్కల్ నుండి హసన్ పర్తి, నష్కల్ నుండి చింతలపల్లి నూతన బైపాస్ లైన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఓఆర్ ఆర్ చుట్టూ నూతన బైపాస్ అలైన్ మెంట్ మార్చాలని కేంద్ర మంత్రిని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈవిషయంపై వెంటనే సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బైపాస్‌ను ఓఆర్‌ఆర్ చుట్టూ అలైన్‌మెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసారు. వరంగల్ మహానగరం వేగంగా అభివృద్ధి చెందుతుందంటే అందుకు వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధుల టీం వర్క్ తోనే సాధ్యమవుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. కాజీపేట డివిజన్ అప్ గ్రేడ్‌పై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రిని మరోసారి కలుస్తామని ఎంపీ తెలియజేసారు. అనంతరం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రి కోమట్‌రెడ్డి వెంకటరెడ్డి మహిళా మంత్రులను, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యలను శాలువాతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తించాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మహేష్ విజ్ఞప్తి

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా అనేక సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలని గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కో-ఆర్డినేటర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అడప మహేష్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం డివిజన్ నాయకులతో కలిసి హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు ఈసందర్భంగా అడప మహేష్ మాట్లాడుతూ తాను గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ కోసం నిజాయితీగా పని చేస్తున్నానన్నారు. ఈక్రమంలో తాను ఆర్థికంగా నష్టపోవడంతో పాటు పోలీసు కేసులు ఎదుర్కొన్నానని, తన సేవలను గుర్తించి తనకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవీని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సౌరం చిన్ని, నాయకులు సౌరం ప్రభాకర్, సౌరం అభిలాష్, కోగిల సుధాకర్, తోట రాకేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళలకు సన్మానం

నవతెలంగాణ-వర్ధన్నపేట



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళలను శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళా సాధికారత దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ లక్ష్మి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కి గ్యాస్, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి మిషన్ ద్వారా ఆర్థిక వృద్ధి సాధించడం కోసం ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమానత్వ సాధనకై ఉద్యమించాలి

నవతెలంగాణ-నర్సంపేట

మహిళా సమానత్వ సాధనకై ఉద్యమించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అన్నారు. శనివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవంలో శ్రీధర్ మాట్లాడుతూ దేశంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపో తున్నాయన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళలపై అత్యాచారాలను నియంత్రించి భద్రత కల్పించడంలో పూర్తిగా విఫ లమైందన్నారు. పనిగంటల తగ్గింపు, సమానత్వం కోసం, పని ప్రదేశంలో సౌకర్యాలు ఏర్పాటు, పురుషులతో సమానంగా వేతనంకై 1857 మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో వేలాది మంది మహిళలు వీరోచితంగా పోరాడినారని తెలిపారు. ఈ పోరాటంలో కాల్పివేతకు గురైన వీరనారీమణుల బలిదానంంతో అనేక హక్కులు సాధించుకున్నారన్నారు. ఇదే రోజునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించిన మహిళా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమైన రోజుగా నిలించిందన్నారు.అనేక పోరాటాల ఫలితంగా బాల్య వివాహాల నిషేద చట్టం, ప్రత్యేక వివాహ చట్టం, వరకట్నం నిషేద చట్టం, సమాన పనికి సమాన వేతనం చట్టం, కుటుంబ కోర్టు చట్టం, మహిళ అసభ్యంగా చిత్రించడాన్ని నిరోధించే చట్టం, ఆస్తి హక్కులో సమాన హక్కు చట్టం, భ్రూణ హత్యల నిరోధక చట్టం, ర్యాగింగ్ నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టం, నిర్భయ చట్టం వంటి చట్టాలు సాధించబడ్డాయని తెలిపారు. మహిళలు అనేక రంగాల్లో పురుషులతో సమానంగా పోటిగా రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళలపై దాడులు హత్యలు, అత్యాచారాలు తీవ్రమైయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా దినోత్సవ స్ఫూర్తితో స్త్రీ సమానత్వం కోసం చట్టాల కోసం పోరాడాలన్నారు.



ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు ఎండీ.ఫరిదా, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, నాయకులు బీ.లక్ష్మీ, గనిపాక ఇంద్ర, ఉదయగిరి సరిత, బెట్టి విజయలక్ష్మీ, ఇప్ప సమత తదితరులు పాల్గొన్నారు.

- బానిసలుగా చూసే మనువాద సిద్ధాంతం అమలుకు బీజేపీ

మహిళలను బానిసలుగా చూసే మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని బీజేపీ ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రకళ, జిల్లా అధ్యక్షురాలు పాల కవిత అన్నారు. శనివారం అంబేద్కర్ సెంటర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ పతకాన్ని ఎగరవేసి కేక్ కట్ చేశారు. మహిళలపై దాడులను నియంత్రించడానికి తీసుకొచ్చిన చట్టాలు అవి ధనవంతుల చుట్టాలుగా మారాయన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. మనువాద సిద్ధాంతాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దుతుందని విమర్శి ంచారు. మతాల, కులాల మధ్య చిచ్చుపెడుతూ ఉన్మాదాన్ని ప్రేరేపిస్తూ అధికారాన్ని కాపాడు కుంటుందన్నారు. ఇప్పటికైనా కండ్లు తెరిచి కట్టదిట్టమైన చట్టాలు



అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు బీరు భారతి, సింగారపు శైలజ, హంస మంజుల, గుంటి ఉపేంద్ర, అరుణ, సరిత, భవాని, దివ్య ఫర్వీన, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

- మహిళలపై దాడులను అరికట్టాలి

మహిళలపై హింస దాడులను అరికట్టాలని పీవోడబ్ల్యూ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు పూలక్క డిమాండ్ చేశారు. శనివారం పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలక్క మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక, పీడిత మహిళలందరూ ఆత్మవిశ్వాసంతో ప్రకటిం చుకున్నారని తెలిపారు. కొన్ని శక్తులు మహిళలను సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అణిచితకు పాల్పడుతున్నాయన్నారు. వేధింపులు, అణిచివేతలు లేనప్పుడే స్త్రీలు పురుషులతో సమానత్వం సాధ్యమతుందన్నారు. ఈదిశలో మహిళలు పోరాటాలలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పీవోడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యులు శైలేంద్ర, స్వరూపక్క, సౌందర్య, కళావతి, వరలక్ష్మీ, కోమల, లక్ష్మీ, భాగ్యక్క, వీరలక్ష్మీ, చైతన్య, శిరీష, విజయ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | మార్చి 09, 2025 | www.navatelangana.com

విద్యే అభివృద్ధి మార్గం : ఎమ్మెల్యే నాగరాజు

- ఘనంగా డ్రీమ్ ఇండియా విద్యాసంస్థ వార్షికోత్సవం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ప్రపంచంలో ఏ రంగంలో రాణించాలన్నా విద్యా ఒక్కటే మార్గమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలో గల డ్రీమ్ ఇండియా హైస్కూల్ 6వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులను లక్ష్యంవైపు దూసుకెళ్లి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్ ఇండియా హైస్కూల్ చైర్మన్ రాజునాయక్, దేవరకొండ అనిల్ కుమార్, ఎంఈఓ రాజురెడ్డి, ప్రిన్సిపాల్ హేమలత, రిటైర్డ్ ఎంఈఓ రామ్‌కిషన్‌రాజ్, హాసన్‌పర్తి మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, నాయకులు వీసం సురేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి, భూక్యా రాజునాయక్, రుగ్వేద్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలకు ఎమ్మెల్యే సన్మానం

నవతెలంగాణ-నయీంనగర్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సుబేదారిలో ఎమ్మెల్యే కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు మహిళలతో కలిసి కేక్‌కట్ చేయించి శాలువాతో సన్మానించి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉజ్వల భవిష్యత్తు మహిళలదేనని, ప్రజాపాలన ప్రభుత్వంలోమహిళా సాధికారత దిశగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ముందుకు వెళ్తుందన్నారు. ఆర్టీసీ లో మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, గృహలక్ష్మి ద్వారా 200యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కి గ్యాస్, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి మిషన్ -2025 కొనసాగుతుందని అన్నారు. ఆర్టీసీలో మహిళాసమైక్య సంఘాల ద్వారా, ఇందిరా మహిళా శక్తి ద్వారా ,బస్సులకు యజమానులను చేసి వారిలో ఆర్థికవృద్ధి సాధించడం. ఇలా ఎన్నో పథకాలతో తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ,మహిళా అభివద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తూ దేశానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎస్‌పి కెనాల్‌లో యువకుడు గల్లంతు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఎస్సారెస్పీ కెనాల్ లో జారిపడి యువకుడు గల్లంతైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు మండల కేంద్రం చెందిన మహమ్మద్ సలీం (19) అనే యువకుడు బహిర్భూమికి వెళ్లి కెనాల్‌లో దిగగా ఒక చెప్పు పడిపోవడంతో అందుకోవడానికి వెళ్లి గల్లంతయినట్లు స్థానికులు పేర్కొన్నారు. గట్టుపైన అతని పాయింట్, ఒక చెప్పుఉంది. ఎస్ఐ అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి సిబ్బందితో గాలిస్తున్నారు.

మహిళా చైతన్యంతోనే సమాజం, దేశాభివృద్ధి

నవతెలంగాణ-నయీంనగర్



వయోవృద్ధులైన అత్త, మామలను వృద్ధాశ్రమంలో చేర్పించకుండా తల్లిదండ్రుల వలే ప్రేమానురాగాలు పంచాలని, మహిళలు చైతన్యవంతులైతేనే సమాజం, దేశం అభివృద్ధి చెందుతుందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు తూపురాణి సీతారాం మహిళలకు విజ్ఞప్తి చేశారు. టాప్రాజిల్లా కమిటి ఆధ్వర్యంలో ,టాప్రా జిల్లా కార్యాలయంలో తూపురాణి సీతారాం, తాడూరి నిర్మల, ఆకునూరు విద్యాదేవి, టి.వనజ, రమాకుమారిల అధ్యక్షవర్గంగా మహిళా దినోత్సవం జరిపారు. ఈ సమావేశంలో కె.జ్యోతిరాణి, జె.ప్రభాకర్‌రెడ్డి, ఎన్.వీరన్న, సిద్ధి రాజయ్య, సమ్మయ్య, సంపత్‌కుమార్, రహీం, సదాశివరెడ్డి, అట్ల వెంకటేశ్వర్లు, రౌతు వెంకట్రామనర్సయ్య, ఆకుతోట మహేందర్, మల్లేశం పాల్గొన్నారు.

'ఏకశిల ప్రైమ్'లో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-దామెర



దామెరలోని ఏకశిల ప్రైమ్ పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ స్త్రీ లేనిదే ఈ సృష్టికి మూలం లేదు కావున నేటి సమాజంలో మహిళలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. పాఠశాల మహిళా ఉపాధ్యాయునిలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, స్టాఫ్‌ఇంచార్జ్‌విజయ్‌కుమార్, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

దాడి కేసులో ఐదుగురిపై కేసు నమోదు

నవతెలంగాణ-కమలాపూర్

గాజుల దిలీప్ కుమార్‌పై దాడి చేసిన ఐదుగురుపై వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. శనివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం తెల్లవారుజామున 3.30 గంటలకు పరకాల గ్రామానికి చెందిన కటుకు గణేష్, నల్లెల గణేష్, గోపగాని శివ, వైనాల లక్ష్మణ్, మల్లెబోయిన జ్ఞానవర్ధన్ అను ఐదుగురు శనిగరం గ్రామ శివారులోని పెట్రోల్ బంకులో పనిచేస్తున్న గాజుల దిలీప్‌కుమార్‌తో పెట్రోల్ పోయమని గొడవకు దిగి అసభ్యంగా ధూషించి దాడిచేసి గాయపరిచినట్లుతెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఐదుగురుపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు

- పరకాల ఏసీపీ సతీష్ బాబు

నవతెలంగాణ-శాయంపేట



స్త్రీ లేకపోతే జననం, గమనం, జీవం లేదని.. స్త్రీ లేకపోతే సృష్టి లేదని పరకాల ఏసీపీ సతీష్‌బాబు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మహిళ కానిస్టేబుల్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం ఏసీపీ మాట్లా డుతూ ప్రతి ఒక్కరు స్త్రీని గౌరవించాలని స్త్రీఎక్కడ గౌరవించబడుతుందో అక్కడ దేవతలు ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ రంజితారావు, ఎస్ఐ పరమేష్, పోలీసులు పాల్గొన్నారు.

అత్మకూరులో...

అత్మకూరు : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని పరకాల ఏసీపీ సతీష్‌బాబు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా మండలంలోని పోలీస్‌స్టేషన్లో మహిళా కానిస్టేబుళ్లు రమాదేవి, ప్రవళికలను శాలువాతో ఘనంగా సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈసంద ర్భంగా ఏసీపీ మాట్లాడారు. స్త్రీ తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు ఆర్ సంతోష్, క్రాంతి కుమార్, రంజిత్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సామాజిక అసమానతలపై ధిక్కారం మహేందర్ కవిత్వం

ప్రముఖ కవి, విమర్శకులు ప్రొఫెసర్ సి. కాశీం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సామాజిక అసమానతలపై ధిక్కారం మహేందర్ కవిత్వం అని ప్రముఖకవి, ఓయూ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్ కళాశాల ప్రధాన ఆచార్యులు సీ.కాశీం అన్నారు. ప్రముఖ కవి, ఉపాధ్యాయుడు బిల్ల మహేందర్ కవితాసంపుటి 'నేనుమరణిస్తూనే ఉన్నాను' ఆవిష్కరణ సభ శనివారం కేయూలో నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెరసంజిల్లా అధ్యక్షులు కవి పొట్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రొఫెసర్ కాశీం పుస్తకావిష్కరణ చేసి మాట్లాడారు. మహేందర్ కవిత్వమంతా మనిషి కేంద్రీకమై సాగుతూ కులమతాల నిచ్చెన మెట్ల వ్యవస్థను ప్రశ్నించిందని అన్నారు. ఈ కార్యక్రమం డాక్టర్ నందిని సిధారెడ్డి, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాళేశ్వర శంకరం, బన్న అయిలయ్య, ఫణీ మాధవి కన్నోజు, తగుళ్ళ గోపాల్, బండారి రాజుకుమార్, వీఆర్ విద్యార్థి, గిరిజామనోహర్ బాబు, పి.చందు, నూర శ్రీనివాసు, లోచన్, కనుకట్ల సురేందర్, వడ్లకొండదయాకర్, షహేనాబాను, ఉపేందర్, సమ్మయ్య, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో శాంతి సమాధానం నెలకొల్పాలి

- హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి సుజయ్‌పాల్

నవతెలంగాణ-నక్కలగుట్ట



కమ్యూనిటీ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా సమూహాల మధ్య ఏర్పడ్డ వైరుధ్యాన్ని ప్రారంభ దశలోనే పరిష్కరించడం ద్వారా డబ్బు, సమయం వృథాకాకుండా, సమాజంలో సామరస్యాన్ని, శాంతిని కొనసాగించవచ్చని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్ అన్నారు. కాళోజీ కళాక్షేత్రం హనుమకొండలో శనివారం జరిగిన కమ్యూనిటీమీడియేషన్ సెంటర్‌పై అవగాహన కార్యక్రమంలో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్ హాజరై మాట్లాడుతూ 'కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం'లో మధ్యవర్తులుగా ఉన్న కుల పెద్దలు శిక్షణ పొందిన వారై ఉంటారు కనుక ఇరుపక్షాలకు పరస్పర ఆమోదయోగ్యమైనరీతిలో వివాదాన్ని పరిష్కరించుకోవడానికి వీలుంటుందన్నారు. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రతి జిల్లాలో, గ్రామంలో అమలు చేస్తే ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. సామూహిక మధ్యవర్తిత్వ కేంద్ర మధ్యవర్తులు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా పక్షపాత వైఖరి చూపించకుండా న్యాయబద్ధంగా వివాదాలను పరిష్కరిస్తారని తెలిపారు. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రంలో మధ్యవర్తులుగా పనిచేయుటకు వరంగల్ జిల్లా నుండి అన్ని కులాలపెద్దలు, అనుభవస్తులు అధిక సంఖ్యలో శ్రద్ధ చూపినందుకు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్.రమేష్‌బాబు, మెంబర్ సెక్రెటరీ సిహెచ్.పంచాక్షరి, వరంగల్, హనుమకొండ, ములుగు, జనగాం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్‌లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య, డాక్టర్ దివాకర టియస్, రిజ్వానా భాష షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే, సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామనాధ్ కేకన్, కిరణ్ ఖారే, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు టి.జీవన్ గౌడ్, ఎం.రమేష్ బాబు, బార్ కౌన్సిల్ మెంబర్ సిరికొండ సంజీవరావు, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే నాయిని





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మహిళలు విద్య, ఉద్యోగ, రాజకీయరంగాల్లో రాణించి ఆదర్శంగా నిలవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకతీయ విశ్వవిద్యాలయంలో యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కాంగ్రెస్ అలువాల కార్తీక్, గోవిందు శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, డాక్టర్ నాయిని గోదారెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఎన్నో పోరాటాల ఫలితంగా నేడు మనం ఈ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. విద్యావైద్య రంగాల్లో మహిళలు ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మీరు చదువుతున్న కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి జిల్లా ఎమ్మెల్యేలందరం కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని వెల్లడించారు. రాజకీయాలకతీతంగా విద్యారంగం బలోపేతం కావాలని ఆయన పిలుపునిచ్చారు .రాణిరుద్రమ ఏలిన మన జిల్లాలో వారి పోరాట పటిమను ప్రతిబింబించేలా ఆడపిల్లలు చదువుకోవాలని కోరారు.ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు .

ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ రామచంద్రం హాస్టల్ డైరెక్టర్ రాజ్ కుమార్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి, ఈసీ మెంబర్ చిర్ర రాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గజ్జెల మల్లేష్, సురాసి కష్ణ, తీగల ప్రేమ్ చందర్, సోల్తి కిరణ్ కుమార్ గౌడ్, మట్టెడ కుమార్, మహ్మద్ పాషా, సౌరం రాహుల్ వర్ధన్, నెమలి నితిన్, లేడీస్ హాస్టల్ డైరెక్టర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ భవన్‌లో

నయీంనగర్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖ పాలకవర్గం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా 'చర్యను వేగవంతం చేయండి' అనే ప్రచారథీమ్‌తో జరుపుకుంటున్నామని ఇది లింగ సమానత్వం, మహిళా సాధికారతకు తక్షణ చర్యల అవసరాన్ని సూచిస్తుందని చెప్పారు. వైస్‌చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్ మాట్లాడుతూ విద్యతోనే మహిళా అభివృద్ధి సాధ్యమని, ప్రతి మహిళావిద్యావంతురాలిగా ఎదగాలని ఆకాంక్షించారు. కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, ఈసి. శ్రీనివాస్‌రావు, చెన్నమనేని జయశ్రీ, డాక్టర్ సిహెచ్.సంధ్యారాణి, పుల్లూరి వేణులు మాట్లాడారు. అనంతరం, హనుమకొండ రెడ్‌క్రాస్ వారు మహిళా పాలకవర్గ సభ్యులు జయశ్రీ, డాక్టర్. సంధ్యారాణి, జిల్లాలో విశిష్ట సేవలందించిన మహిళా మణులను పూలమాల, శాలువా, షీల్డ్‌తో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ మాగంటి శేషుమాధవ్, డాక్టర్ సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ, బాశెట్టి హరిప్రసాద్, అవార్డు గ్రహీతలు డాక్టర్ అంజనీదేవి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్‌జ్యోతి, డాన్సర్ కాట్రగడ్డ హిమాన్సీ చౌదరి, సంగీత ఉపాధ్యాయురాలు యోషా,కార్డియాలజిస్టు డాక్టర్ మమతారెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.సరిత, షీటీమ్స్ ఇన్‌స్పెక్టర్ కె.సుజాత, వి.రాజ్యలక్ష్మి, పావని, లూయిస్ ఆదర్శ, యమ పద్మజ, రెడ్ క్రాస్ డాక్టర్లు జె.కిషన్‌రావు, టి.మదన్ మోహన్ రావు, మొహమ్మద్ తాహర్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రామిక మహిళా హక్కుల కోసం ఉద్యమిద్దాం

- ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు నళిగంటి రత్నమాల

నవతెలంగాణ-నయీంనగర్



అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోరాటస్ఫూర్తితో శ్రామిక మహిళా హక్కుల కోసం ఉద్యమిద్దాం అని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు నళిగంటి రత్నమాల, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు. హనుమకొండ సౌత్ మండల కమిటీ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్, మేకల రఘుపతి స్మారక భవనంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ అధ్యక్షత వహించగా, నళిగంటి రత్నమాల, మంద సంపత్ ఇరువురు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా పని గంటల తగ్గింపుకు, పని పరిస్థితుల మెరుగుకై, వేతనాల పెంపుకై, ఓటు హక్కుకై సుదీర్ఘ పోరాటల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి 115 ఏండ్ల చరిత్ర ఉందని, అంతకన్నా ఎక్కువ చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా మహిళల పోరాటాలకు ఉందన్నారు. తరతరాల నుండి మన సమాజంలో ఆర్థిక అసమానతలు తీవ్రస్థాయిలో వేళ్ళూలుకొని ఉండటం మూలాన మహిళలు అవమానాలకు, హింసకు, దాడులకు గురౌతూనే ఉన్నారన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో పురోగతిని సాధించామని ,అభివద్ధి వైపుకు దూసుకుపోతున్నామని మన పాలకులు చెప్పుకుంటున్నప్పటికీ మనువాద భావాజలం మనస్మృతి అడుగు జాడల్లో మతం పేరుతో కులం పేరుతో మహిళా హక్కులని కాల రాస్తున్నారని అన్నారు. పాలకవర్గాల పరిపాలన లో మహిళలు అన్ని రంగాలో అభివద్ధి అవుతున్నారని, పేపర్ ప్రకటనలో బహిరంగ సభలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగస్వాములుగా అన్ని రంగాలో చేస్తున్నామని ప్రకటనల వరకే సరిపోయిందని వాపోయారు.ఆడ పిల్లలపై, మహిళలపై అత్యాచారాలు, ప్రేమవివాహాలు చేసుకుంటే కుల దహంకార హత్యలు, కుల బహిష్కరణలు, అవమానాలు దాడులు పెరిగిపోతున్నాయని మహిళకు రక్షణ లేకుండా పోయిందని వారు ఆవేదన వక్త పరిచారు. ఈ కార్యక్రమంలో ఐద్వా, సిఐటియు, కెవిపిఎస్ జిల్లానాయకులు ఆలకుంట మల్లయ్య, కోడే పాకా సదానందం, మహిళా నాయకులు పగిడే రాని, నేత గాని భారతి, గడమల్ల విజయ, సిరిమల్ల సుభద్ర, నవ్య, సౌజన్య, కూర్కు రజిత ,రాజమ్మ , మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



వరంగల్ మహానగర పరిధిలోని శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని పాఠశాలలోని విద్యార్థుల తల్లులను ఆహ్వానించి మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ లయన్ ముచ్చ రాజిరెడ్డి పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ అరుణరాజిరెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ కార్యక్రమానికి విచ్చేసిన మహిళామణులందరికీ మొదటగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు స్త్రీ ఏ విషయంలోనూ తక్కువ కాదని, ఆమె సృష్టికి మూలం, జీవం పోసే దైవం , భగవంతుని అతిపెద్ద సృష్టి అన్నారు. ఎక్కడైతే స్త్రీ గౌరవం పొందుతుందో అక్కడే సకల దేవతలు కొలువై ఉంటారన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి మాట్లాడుతూ మహిళ ప్రవేశించని రంగంలేదని సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో విజయాలు సాధిస్తున్నారని అన్నారు.

ప్రస్తుత మన దేశ ప్రథమ పౌరురాలు కూడా ఒక మహిళ అని తెలియజేశారు. కుటుంబం కోసం త్యాగం చేసే మహిళ వెనుకబడినట్లు కాదని మనం ముందు ఉండడం కోసం వారు వెనక నడుస్తున్నారన్నారు. మహిళల ను గౌరవించడం అంటే మన అమ్మకు మనం గౌరవం ఇస్తున్నట్లు అని అన్నారు.మహిళా అంటే అన్నపూర్ణే కాదని మహిషా సుర మర్ధిని, మహిళల సహనం హిమాలయాల ఎత్తుతో సమానమని చెప్పారు. తదనంతరం కార్యక్రమానికి విచ్చేసిన మహిళలందరికీ ఆటల పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేసినారు. పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయినీలకు సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, కరస్పాండెంట్, తల్లులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-నక్కలగుట్ట



తెలంగాణ రాష్ట్రతాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ సుజోయ్‌పాల్ హనుమకొండకు శనివారం రాగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి స్వాగతం పలికారు. బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో జాతీయ లోక్‌అదాలత్, సామాజిక వర్గం మధ్యవర్తిత్వ కేంద్రం ఏర్పాటుపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు రాగా ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద కలిశారు.

కాంగ్రెస్‌తోనే పేద ప్రజల అభివృద్ధి

నవతెలంగాణ-దామెర



కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజల అభివద్ధి జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడుమన్నెం ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం దామెర, ఊరుగొండ గ్రామాల్లో గ్రామ అధ్యక్షులు పోలేపాక బిక్షపతి, దురిశెట్టి బిక్షపతిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన చేసి బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ మంత్రిమండలి ఆమోదించి అమలు చేస్తున్నందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థలఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, జిల్లా నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు జక్కుల రవీందర్, సదిరంపోశయ్య, కూనమల్ల రవీందర్,శనిగరం సుధాకర్, బిల్ల రమణారెడ్డి, మొద్దుప్రవీణ్, మండల యూత్ అధ్యక్షుడు నల్ల సుధాకర్, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళలు పురుషులతో సమానంగా రాణించాలి

- పరకాల సివిల్ జడ్జి శాలినీ లింగం

నవతెలంగాణ-పరకాల



మహిళలు పురుషులతోపాటు అన్ని రంగాలలో పురుషులతో పాటు సమానంగా రాణించాలని పరకాల సివిల్ జడ్జి శాలరీ లింగం అన్నారు. గురువారం పరకాల సివిల్ కోర్టులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెండెల భద్రయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో పరకాల సివిల్ జడ్జి శాలినిలింగంతో పాటు, మహిళ ఉద్యోగులను, న్యాయవాదులను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మహిళలు ఎవరికి తీసిపోరన్నారు. సమాజంలో ధైర్యంగా నిలబడ్డప్పుడే ఏరంగంలోనైనా ముందడుగు వేయచ్చన్నారు. అప్పుడే సమాజంలో గౌరవ మర్యాదలు, ఉన్నత స్థాయి దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో ఏపీపీ రుధిర, ఏపీపీకుమార్, న్యాయ సేవ అధికార సంస్థ తాలూకా సభ్యులు ఒంటేరు రాజమౌళి, ఎక్సైజ్ ఎస్ఐ సులోచన, న్యాయవాది లక్కం శంకర్, ఏ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 481 కేసుల పరిష్కారం

పరకాల సివిల్ కోర్టులో జరిగిన జాతీయాలు లోక్ అదాలత్ పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారమైనట్లు సివిల్ జడ్జి, జాతీయ లోక్ అదాలత్ తాలూకా చైర్మన్ శాలిని లింగం తెలిపారు. మొత్తం 481 కేసులు పరిష్కారం కాగా 1 లక్ష 17 వేల రూపాయలకు పైగా జరిమానాల ద్వారా వచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో పరకాల కోర్టు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కొప్పుల శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెండెల భద్రయ్య, ఏసీపీ సతీష్ బాబు, ఏపీపీ రుధిర,ఎంపిపి కుమార్,లోక్ అదాలత్ సభ్యులు ఒంటేరు రాజమౌళి,పి వెంకటరమణ,ఎం రవి కూమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : రేవూరి

నవతెలంగాణ-ఆత్మకూరు



కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళలా తోడు నీడగా ఉంటానని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పెంచికలపేటలో వివిధ కారణాలతో మృతి చెందిన బత్తిని లక్ష్మి, చిట్టి ఐలయ్య, కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ ఎంపీటీసీ వరుణ్ గాంధీ, మాజీ ఎంపిటిసి పరికరాల వాసు, పెంచికల పేట గ్రామఅధ్యక్షులు ఏగితేలింగమూర్తి,యూత్‌నాయకులు మంగరాజు, సీనియర్ నాయకులు హర్షం అశోకు, కృష్ణంరాజు, మందపల్లి శీను ,మంగ లింగయ్య, మంగ రాజయ్య, ముదిగిరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి

నవతెలంగాణ-ఐనవోలు



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్ ప్రజలకు ఉపయోగపడేలా ఉం డాలని ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చుక్కయ్య, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ కాడబోయిన లింగయ్యలు అన్నారు. శనివారం మండలం లో రైతుసంఘం వ్యవసాయ కార్మిక సంఘం వృత్తి సంఘాల మండల కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ టెంపుల్ దగ్గర మండల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మడిగె నాగరాజు, మాదాసి పోచమ్మ అధ్యక్షత వహించగా వారు మాట్లాడుతూ గత నెలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రజలను విస్మరించి బడా పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. ఈ నెలలో రాష్ట్ర ప్రభుత్వం పెట్టే బడ్జెట్ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. మండలంలో రైతులు తీవ్ర రైతాంగ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఏళ్ల తరబడి భూముల సమస్యల్ని పరిష్కారంకాకుండా ఉంటున్న విషయం సదస్సులో పాల్గొన్నటువంటి రైతులు వివరించారు.

అదేవిధంగా గ్రామాలలో రైతు భరోసా పడనటువంటి రైతులు అనేక మంది ఉన్నారని ఎన్నికల్లో ఇచ్చిన విధంగా రెండు లక్షల రైతు రుణమాఫీ గ్రామాల్లో రైతులను మాకు అందినటువంటి వాళ్ళు ఇంకా చాలామంది ఉన్నారు. వత్తిదారులకు ఇతర సామాజిక వర్గాలకు ఇచ్చినటువంటి హామీల అమలు తీరుతను పరిశీలించడానికి రైతుసంఘం వ్యవసాయ కార్మిక సంఘం కార్మిక సంఘం, కార్మికులు వృత్తిదారులు సంఘం గ్రామాలలో పర్యటించాలని నిర్ణయించారు. ఎన్నికలలో కాంగ్రెస్ కు నాయకత్వం వహించిన రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో సఫలీకతం కాలేదు. ప్రత్యేకించి రైతుల సమస్యల్ని భూమాత విధివిధానాల్ని వెంటనే విడుదల చేయాలని చుక్కయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు కొంకటి శంకర్ రెడ్డి,నాయకులు గుండెకారి బాబురావు, దీకొండ ఉప్పలయ్య, సంఘం మండల నాయకులు కే కవిత, పోచమ్మసజన తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలకు భయపడొద్దు

ఇంపాక్ట్ ఆధ్వర్యంలో మోటివేషనల్ తరగతి



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

ఈ విద్యా సంవత్సరంలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పరీక్షలను బూచి లాగా చూసి భయపడొద్దని ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ , మోటివేషనల్ స్పీకర్ పెద్ది పధ్వీ అన్నారు. శనివారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి పాఠశాలలో శనివారం ఇంపాక్ట్ ఆధ్వర్యంలో పథ్వీ పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, ఎగ్జామ్ ఫోబియా పై అవగాహన తరగతి నిర్వహించారు. పరీక్షల సందర్భంగా ఒత్తిడిని ఎలా అధిగమించాలి, జ్ఞాపకశక్తిని ఎలా పెంపొందించుకోవాలి అనే విషయాలపై విద్యార్థులకు సమగ్రంగా అవగాహన కల్పించారు.

రామప్ప దేవాలయాన్ని సందర్శించిన వివిధ దేశాల జర్నలిస్టులు

నవతెలంగాణ-ములుగు



వెంకటాపూర్ మండలంలోని పాలపేట గ్రామంలో రామప్ప దేవాలయాన్ని శనివారం హైదరాబాదులోని మానవ వనరుల అభివద్ధి సంస్థలో శిక్షణ కొరకు వచ్చిన గయానా, శ్రీలంక, నేపాల్, టాంజానియా, సురేనమ్ దేశాలకు చెందిన జర్నలిస్టులు సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చ కులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసా దాలను అందజేశారు. ఆలయ విశి ష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించగా ఆలయ శిల్ప కళా అద్భుతంగా ఉందని కోని యాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఎంసిహెచ్ఆర్‌డి టి శ్రీనివాస్, సతీష్, రవి, వెంకటాపూర్ ఎస్సై సతీష్, ఆర్ఐ విజేందర్ ఉన్నారు.



టేకుమట్లను కమ్మేసిన పొగమంచు

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండల కేంద్రాన్ని శనివారం ఉదయం పొగ మంచు కమ్మేసింది. ఉదయం 9గంటలైనా మంచు తెరలు తొలగిపోలేదు. సూర్యుడి జాడ కనపడ లేదు. దీంతో ఉదయం కూలి పనులకు వెళ్లాల్సిన క్రయ విక్రయదారులు ఎన్నో అవస్థలు పడ్డారు. రోడ్లపై వాహనాలు కనిపించక పోవడంతో ఎదురుగా ఏ వాహనం వస్తుందో అని ప్రజలు భయాందోళనకు గురయ్యారు. రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారులకు అంతరాయం కలిగింది. పంట పొలాల్లో తీవ్రత ఎక్కువగా ఉండడంతో రైతులకు కూడా ఇబ్బందికరంగా మారింది. ఈ పొగ మంచు చూపరులను ఆకట్టుకోగా రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారులు ఆగి స్వీయచిత్రాలు తీసుకొని ప్రకృతిని ఆస్వాదించారు. హిమాలయాల్లో తేలినట్టుగా ఉందంటూ సంబరపడ్డారు.

కర్కపల్లి కుంటలో పడి బర్ల కాపరి మృతి

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం కర్కపల్లి గ్రామానికి చెందిన తొర్రి సంపత్ (35) అనే గొర్లకాపరి శనివారం కర్కపల్లికుంటలో పడి మృతి చెందాడు. తెలిసిన వివరాల ప్రకారం..సంపత్ రోజు వారిలాగే పశువులను మేతకు తీసుకువెళ్లాడు. గ్రామపంచాయతీ వెనకాల ఉన్న కుంటలో మేత మేసిన పశువులు కుంటలోకి దిగాయి. సాయంత్రం వేళ కావడంతో పశువులను ఇంటికి తీసుకు వెళ్లే క్రమంలో కుంటలో ఉన్న పశువులు బయటికి రాకపోవడంతో కుంటలోకి వెళ్లాడు. జెసిబి తీసిన గుంతలు ఉండడంతో అందులో పడి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. సంఘటన స్థలాన్ని గణపురం ఎస్ఐ రేఖఅశోక్ పరిశీలించారు. కుంటలో పడ్డ సంపత్ మతదేహాన్ని బయటికి తీసి పంచానామా చేసి పోస్టు మార్టం నిమిత్తం భూపాలపల్లి 100 పడకల ఆస్పత్రికి తరలించారు.



'మహిళ జగతికి నీవే ఆధారం' సీడీ ఆవిష్కరణ

నవతెలంగాణ-చిట్యాల

మహిళ జగతికి నీవే ఆధారం అనే సిడిని ఆవిష్కరించిన సిఐ మల్లేష్ యాదవ్ శనివారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఆవిష్కరించారు. మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన రచయిత దాసరి నరేష్ రచించిన పాటల సిడి మహిళా జగతికి నీవే ఆధారం సిడిని సీఐ మల్లేష్ యాదవ్ చేతుల మీది ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమాజాభివృద్ధి కోసం రచయితల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. రచనలతో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి మంచి మార్గంలో పెళ్లెందుకు ఇలాంటి పాటలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఐలన్న, సీనియర్ పాత్రికేయులు చింతల రమేష్, గాయని గాయకులు రోజా, సంధ్య, పుల్ల ప్రతాప్ వర్తమానం గేయ రచయిత మ్యాదరి సునీల్, రాజునాయక్, దివాకర్, రాజు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డుకు విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-రేగొండ

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న వెంగళ ఉజ్వల్, ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఇందుకుగాను ఉజ్వల్ కు పదివేల రూపాయలు ప్రభుత్వం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తదుపరి విద్యార్థి జిల్లా స్థాయిలో పాల్గొని తన ఎంపికైన ప్రాజెక్టును ప్రదర్శించాల్సి ఉంటుంది. ఈ విద్యార్థి భారత ప్రభుత్వం నిర్వహించే సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రతిభ పోటీలకు ఎంపికైనందుకు శనివారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామంలో ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి గొల్లెపెల్లి సంతోష్‌గౌడ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారిచే ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.కంటి వైద్య శిబిరానికి గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వందమంది పేషంట్లకు కంటి పరీక్షలు నిర్వహించి 40మంది పేషెంట్లకు కంటిలో పొరలు,శుక్లములు వచ్చినట్లుగా గుర్తించి వారిని హైదరాబాదులోని పుష్పగిరి కంటి హాస్పటల్ నందు కంటి ఆపరేషన్లు చేపిస్తామని లయన్స్ క్లబ్ జనరల్ సెక్రటరీ అప్తాలామిక్ వెంకన్న తెలిపారు.



కోటగుళ్ల శిల్ప సంపద మహా అద్భుతం

పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ విద్యార్థులు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని కాకతీయుల శిల్పకళ వైభవశాలయం సముదాయాన్ని (కోటగుళ్ల)ను శనివారం హైదరాబాదు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం చరిత్ర, సాంస్కతి, పర్యాటకశాఖ, తెలుగు శాఖ విద్యార్థులు 40 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎంఏ శ్రీనివాసన్, ఈ యాదగిరి గౌడ్ నేతత్వంలో సందర్శించి అధ్యయనం చేశారు. చరిత్రను తెలుసుకోవడం దానిని పరిరక్షించి భావితరాలకు అందించడం కోసం తాము రెండు రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాకతీయుల కట్టడాలని సందర్శించి లోతుగా అధ్యయనం చేస్తున్నట్లు ప్రొఫెసర్లు తెలిపారు. ట్రిపుల్ టి నగరం(టౌన్, టెంపుల్ ట్యాంక్) గా కాకతీయుల కాలంలో ఘనపురం వైభవోపేతంగా విలసిల్లిందని, కాకతీయుల నిర్మాణాల్లో ఘనపేశ్వరాలయ సముదాయం (కోటగుళ్ళు) ఎంతగానో ప్రాశస్త్యాన్ని పొందాయని, చారిత్రక గణపురం, గణపేశ్వరాలయ సముదాయం, ఘనప సముద్రముల చరిత్రను సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్, కోటగుళ్ల గైడ్ తాళ్లపల్లి యుగేందర్ గౌడ్ లు తెలిపారు. కోటగుళ్ల అపురూప శిల్ప సంపద తమ ఎంతో ముగ్ధుల్ని చేసిందని యూనివర్సిటీ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

నేటి నుంచి 16వరకు కోటంచ బ్రహ్మోత్సవాలు

10న స్వామి వారి కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-రేగొండ





మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా ఫాల్గుణ శుద్ధ దశమి రోజున నిర్వహిస్తారు. నేడు ఆదివారం రోజు నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభమై వారం రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతాయి. వందల ఏండ్ల చరిత్ర కలిగిన కొడవటంచ క్షేత్రం భక్త జనం పాలిట కొంగు బంగారమై విరాజిల్లుతోంది.

రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న ఆలయం

ఒకప్పుడు చిన్న ఆలయంగా ఉన్న కొడవటంచ ప్రస్తుతం పెద్ద దేవాలయంగా ఏర్పడింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అనేక నిధులు తెప్పించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. రూ.12 కోట్లతో ఆలయ ప్రాకారం, గర్భగుడి పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నారు. రెండు కోట్లతో షాపింగ్ మాల్స్, వివిపి గెస్ట్ హౌస్ లు, సీసీ రోడ్ల నిర్మాణాలు చేపడు తున్నారు. జాతరలో ఈసారి రోడ్లు వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు కషి చేస్తున్నారు. పెద్ద రథం తిరిగేందుకు రోడ్లు వెడల్పు చేశారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఈ నెల 9నుంచి 16 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబవుతోంది. 10న స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 14,15,16 తేదీల్లో జాతర వాహనాలు తిరుగుట, బోనాలు, బండ్లు తిరుగుట, స్వామి వారి పెద్ద రథోత్సవం వేడుకలు జరుగుతాయి. నాగ బలి కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

పెరుగుతున్న భక్తుల తాకిడి

ఒకప్పుడు బ్రహ్మోత్సవాల సందర్భంగా మాత్రమే భక్తుల తాకిడి ఉండేది. కానీ ప్రస్తుతం నిత్యం భక్తులు పూజలతో కొడవటంచ పుణ్యక్షేత్రం కళకళలాడుతోంది. కోరిన కోరికలు తీరిన భక్తులు స్వామివారికి పల్లకి సేవలు చేయడం, అభిషేకాలు, పండుగ వేళ పూజలు, కార్తీక మాసంలో చేపట్టే సత్యనారాయణ వ్రతాలు, దీపోత్సవం వంటి కార్యక్రమాలతో స్వామివారి క్షేత్రం మహిమానిత్వంతో విరాజిల్లుతుంది.

బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం...

ఈ నెల 9నుంచి జరిగే బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నాం. చలువ పందిళ్లు, విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశాం. బ్రహ్మోత్సవాలకు హాజరై భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. తాగునీటి వసతి, భక్తులు విడిది కోసం ఆలయ ప్రాంగణం సిద్ధం చేశాం. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సహకారంతో జాతర సమీపంలోని రహదారుల ఇరుప్రక్కల జంగల్ కటింగ్ చేపించం. రహదారులకు మరమ్మత్తులు చెపించం. ఈ నెల 10న స్వామి వారి కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ కళ్యాణోత్సవానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు హాజరై పట్టువస్త్రాలు సమర్పిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కపకు పాత్రులు కాగలరు.

ఆలయ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి

రెండేళ్లుగా వేసవి భత్యం నిలిపివేత..!

ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ తొలగింపు

ఆందోళలో ఉపాధి కూలీలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కూలీలకు వేసవి కాలంలో చెల్లించాల్సిన భత్యం నిలిపి వేశారు. రెండేళ్ల నుంచి వేసవిభత్యం మంజూరు కాకపోవడంతో కూలీలు ఆందోళన చెందుతున్నారు.ఈ వేసవికాలంలోనైనా భత్యం చెల్లిస్తారో లేదో తెలియని పరిస్థితి నెలకొంది. గతంలో వేసవికాలంలో ఉపాధి పని దినాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూలీలకు అదనపు భత్యం చెల్లించింది. ఫిబ్రవరి నెలలో 20శాతం, మార్చిలో 25, ఏప్రిల్, మే నెలల్లో 30, జూన్ నెలలో 20శాతం అలవెన్స్ గా చెల్లించారు. దీంతో కూలీలకు పని చేసిన కూలీ డబ్బులతో పాటు అలవెన్స్ పేరిట అదనపు ఆదాయం వచ్చింది. అదనపు చెల్లింపుతో కుటుంబ పోషణకు ఉపయోగకరంగా ఉండేది. అయితే రెండేళ్ల నుంచి వేసవి అలవెన్స్‌ను ప్రభుత్వం నిలిపివేయడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలో మొత్తం జాబ్ కార్డులు 8,492 ఉండగా పనిచేసే కూలీలు 1,114మంది ఉన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో అడవుల్లో కందకాలు తవ్వకం , మట్టిరోడ్ల నిర్మాణం, నర్సరీ పనులు, పశువుల పాకల నిర్మాణం తదితర పనులు నడుస్తుండగా 870మంది కూలీలు పని చేస్తున్నారు. అయితే మధ్యాహ్నం1.30 గంటకు వేసవి ఎండ తీవ్రతకు తట్టుకోలేక కూలీలు పనులు నిలిపి వేయాలని కోరుతున్నారు. రోజువారీ కొలతల ప్రకారం పని పూర్తి చేయాలంటూ మేట్లు చెబుతున్నారు. కూలీలకు నిర్దేశిత పనివేళలు లేవని, నిర్ణయించిన కొలతల ప్రకారం పని ఎప్పుడైనా పూర్తి చేసుకునే అవకాశం ఉందని ఈజీఎస్ ఏపిఓ హరీష్ చెబుతున్నారు.



ఎన్ఐసి సాఫ్ట్‌వేర్‌తో సమస్య..

గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధిహామీ పనులకు సంబంధించి వినియోగించిన సాఫ్ట్‌వేర్‌ను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. రెండేళ్ల క్రితం దేశవ్యాప్తంగా నేషనల్ ఇర్మమెటిక్స్ సెంటర్(ఎన్ఐసీ) సాఫ్ట్వేర్ ప్రవేశపెట్టింది. దీని ద్వారా కూలీలందరికీ కేంద్ర ప్రభుత్వమే నేరుగా కూలీడబ్బులను బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. కూలీలకు రోజుకు రూ.300 చొప్పున చెల్లిస్తోంది. ప్రస్తుతం నర్సరీ పనులు, కందకాలు తవ్వకం, మొక్కల సంరక్షణ తదితర పనులకు వస్తున్న కూలీలు వేసవి భత్యం చెల్లింపుపై ఆశతో ఎదురుచూస్తున్నారు. అయితే ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్‌లో వేసవి భత్యం చెల్లింపులపై ఆప్షన్ లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం అలవెన్స్‌ను చెల్లించడం లేదని ఉపాధిహామీ అధికారులు పేర్కొంటున్నారు. రెండేళ్ల నుంచి అలవెన్స్ రావడం లేదని, ఇప్పటి వరకు ఎలాంటి ఆదేశాలు జారీ కాలేదని తెలిపారు.

కోర్టు కేసుల్లో ఇరువర్గాల రాజీ మార్గమే సరైన నిర్ణయం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణబాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కోర్టు కేసులలో ఇరువర్గాల రాజీ మార్గమే సరైన నిర్ణయం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పి నారాయణబాబు తెలిపారు.శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు ప్రసంగించారు. ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజీ మార్గాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రాజీమార్గమే రాజమార్గమని మనసులో నాటుకోవాలని సూచించారు. దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కావన్నారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రరావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు ఎన్. విషువర్ధన్‌రావు, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, బెంచ్ మెంబర్లు లతీఫ్,ఎస్. నాగరాజు, జి. రాజేందర్, ఎం.సంధ్య,డిప్యూటీ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కే. అక్షయ, జి.ప్రియాంక, న్యాయవాదులు ఆనందరావు, సుధారాణి, కవిత, వసంత పాల్గొన్నారు.



సాగునీరందక ఎండుతున్న పంటలు

ఇబ్బందులు పడుతున్న రైతులు.. పట్టించుకోనికాంగ్రెస్ ప్రభుత్వం...

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్

నవతెలంగాణ-చిట్యాల

పంట పొలాలకు సాగు నీరందక పంటలు ఎండిపోతున్నాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదనిబీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ విమర్శించారు. శనివారం మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్‌తో కలిసి ఆయన మండలంలోని చలివాగు ఆయకట్టు కింద సాగవుతున్న పంట పొలాలను సందర్శించారు. సారునీరందక ఎండిపోతున్న పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగిలో ప్రభుత్వం సాగునీరు ఇస్తుందనే ఆశతో రైతులు అత్యధికంగా వరిపంట సాగు చేశారని, కానీ చలివాగు పూర్తిగా ఎండిపోవడం భూగర్భ జలాలు అడుగంటి పోవడం బావుల్లో నీరు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వేలాది రూపాయలు అప్పు చేసి సాగు చేసుకున్న పంటలు చేతికొచ్చే సమయంలో ఎండిపోవడంతో రైతన్నలు ఆర్థికంగా, మానసికంగా కుంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చలివాగుపై చెక్‌డ్యాం నిర్మిస్తే ఎమ్మెల్యే కార్యకర్తలతో చెక్ డ్యాం ధ్వంసం చేయించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుత ఎమ్మెల్యే వెంటనే నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పాలకవర్గం కాంట్రాక్టర్ వైఖరికి నిరసనగా మత్స్యకారుల ఆందోళన

నవతెలంగాణ-గణపురం

గణప సముద్రం సరస్సు పాలకవర్గం, కాంట్రాక్టర్ వైఖరిని నిరసిస్తూ శనివారం సాయంత్రం మత్స్య కార్మికులు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. శనివారం గణప సముద్రం సరస్సు సొసైటీ పరిధిలోని మత్స్య కార్మికులు దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాలకవర్గం కాంట్రాక్టర్లు ఒకటై తమ పొట్టగొట్టాలని చూస్తున్నారని చెరువులో గతంలో ఉన్న చేపలను కాంట్రాక్టర్ తమతో పట్టించి అతి తక్కువ ధరకు తరలించేందుకు కుట్ర జరుగుతుందని కార్మికులు ఆరోపించారు. కాంట్రాక్టర్ పాలకవర్గం కనుసనల్లో చెరువులో వేసిన చేప పిల్లలు ఎదగలేదని కేవలం ఏడు నెలల్లో చేపలు పట్టడం సాధ్యం కాదని గతంలో ఉన్న చేపలని వారు తరలించుకుపోయే ప్రయత్నం చేస్తున్నారని మత్స్య కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి వరప్రసాదంగా ఉన్న గణపసముద్రం సరస్సును కాంట్రాక్టర్‌కు ధారాదత్తం చేయాలని చూస్తున్నారని. దీంతో వందలాది మత్స్య కార్మిక కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఇప్పటికే 7నెలలుగా చేపల వేటకు వెళ్లక తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గం నిర్ణయంతో మత్స్య కార్మిక కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌లు స్పందించి తమకు న్యాయం చేయాలని కార్మికులు విజ్ఞప్తి చేశారు.



దశాబ్దాలా పోరాటమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ గోవిందరావుపేట

దశాబ్దాల పోరాటమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు మంచాల కవిత కందుల రాజేశ్వరి అన్నారు. మండలంలోని పసర సిపిఐ(ఎం)కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత రాజేశ్వరిలు మాట్లాడుతూ హక్కుల కోసం, స్వేచ్ఛ కోసం, సమానత్వం కోసం పోరాడటానికి మహిళలందరూ ముందుండాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో ముందుండాలని వారు తెలియజేశారు. మహిళలకి ఉచిత బస్ ప్రయాణం వలన వారికి కేటాయించిన సీట్లలో వాళ్లే కూర్చోవడానికి హక్కు లేని పరిస్థితి రోజూ కనిపిస్తూనే ఉన్నదని అన్నారు. పేరుకు మాత్రమే మహిళలు మహారానులు అని రాజకీయ నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తారు కానీ, ఆచరణలో మాత్రం పాటించరని తీవ్రంగా విమర్శించారు. కార్యక్రమంలో శ్రీరామోజు సువర్ణ,సంకినేని రాజేశ్వరి గోసులమణెమ్మ, కల్లెం కళమ్మ, నాగేశ్వరమ్మా, కవిత, తిరుపతమ్మ, మంగమ్మ సమ్మక్క పాల్గొన్నారు.





డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు మిషన్ భగీరథ నీళ్లుసరఫరా

కాలనీలో మౌలిక వసతులను ఏర్పాటు చేస్తాం

మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేషాలపల్లి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లకు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి సంపు ద్వారా మిషన్ భగీరథ నీటిని ఇండ్ల పైకి సరపర చేస్తామని మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ తెలిపారు. శనివారం భూపాలపల్లి వేషాలపల్లిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ కాలనీ లోమౌలిక వసతుల కోసం డబుల్ బెడ్ రూమ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మేరా సురేష్ ఆధ్వర్యంలో కాలనీవాసులతో కమిషనర్ మౌలిక సౌకర్యాల ఏర్పాట్లు పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలం డబుల్ బెడ్‌రూమ్‌లో నీటి వసతి లేదని బోర్ల ద్వారా వేసిన నీరు అడుగంటిపోయి సరిపోవడం లేదని, మిషన్ భగీరథ నీరు అందించాలని కాలనీవాసులు కమిషనర్‌ను కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. త్వరలోనే ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి సంపు ద్వారా మిషన్ భగీరథ నీళ్లను సరఫరా చేస్తామని అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కమ్యూనిటీ హాల్ వద్ద నిర్మించాల్సిన సీసీ, డ్రెయిన్ పెండింగ్‌లో ఉన్న ఇంటర్నల్ కనెక్టింగ్ రోడ్స్ పూర్తి చేస్తామన్నారు. కాలనీలో ప్రతిరోజు శానిటేషన్ పనులు జరుగుతాయని, భాస్కరగడ్డ నుండి వేశాలపల్లి డబుల్ బెడ్ రూమ్ వరకు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. కాలనీకి కావలసిన మౌలిక వసతులను త్వరలోనే ఏర్పాటు చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ టి.రమేష్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ బి మానస, సానిటరీ ఇన్స్పెక్టర్ జి.నవీన్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో గుత్తికోయ మహిళ మృతి

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని జలగలంచ గుత్తికోయగూడానికి చెందిన మడకం ఇడిమి (26) జలగలంచ సమీపంలోని దుర్గం గుట్ట వద్ద అనుమానాస్పద స్థితిలో మతి చెందింది. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సమాచారం మేరకు స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తన పోలీసు బలగాలతో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. తాడ్వాయి గ్రామపంచాయతీ పరిధిలో గల జలగలంచ గుత్తి కోయ గూడానికి చెందిన మడకం ఇడమయ్య కూతురు మడకం ఇడిమి(26) గత సంవత్సరం 2024 జులై 11వ తేదీన ఇంట్లో గొడవ పెట్టుకుని ఉదయం 6గంటలకు పుట్టగొడుగులకని అడవికి వెళ్లింది, కానీ తిరిగి రాలేదు. పరిసర ప్రాంతాల్లోని గుత్తి కోయ గుడెంలను వెతికిన ఆచూకీ తెలియలేదు. అంతకుముందు గొడవ జరిగినప్పుడల్లా చత్తీస్గఢ్ రాష్ట్రానికి వారి బంధువుల వద్దకు వెళ్లి మళ్లీ తిరిగి వస్తూ ఉండేదని బంధువులు తెలిపారు. ఇప్పుడు కూడా అలానే వెళ్లిందనుకొని ఎటువంటి ఫిర్యాదు చేయలేదని తెలిపారు. తాడ్వాయి పోలీసులు మతురాలి తండ్రి మడకం ఇడుమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

జనగామ

ఆదివారం | మార్చి 09, 2025 | www.navatelangana.com

సృష్టికి మూలం స్త్రీ : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని శాఖలలో గ్రామ, మండల, జిల్లా స్థాయి వరకు విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులందరికి, జిల్లాలోని మహిళందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం తెలిపారు. సృష్టికి మూలం స్త్రీ అని, పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్ని రంగాల్లో ముందడుగు వేస్తు, విజయాలు సాధిస్తు, ఉన్నత శిఖరాలకు చేరుతున్నారని, వారందరూ స్ఫూర్తి దాయకమన్నారు. ఈ నెల 10న సోమవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ పేర్కొన్నారు

ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఈ నెల 10 నుంచి ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభం కానుంది. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి కారణంగా ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిన విషయం విధితమే. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసినందున తిరిగి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ శనివారం తెలిపారు. వినతుల స్వీకరణ కార్యక్రమం ఈ నెల 10 (సోమవారం) నుంచి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్‌లో అలాగే మండల స్థాయిలో కూడా యథావిధిగా కొనసాగుతుందని కలెక్టర్‌వెల్లడించారు. కావున జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని, తమ అర్జీలతో ఈ ప్రజావాణిని వినియోగించుకోవాలని కోరారు.

కోవర్టు రాజకీయాలను మానుకోవాలి



నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు కోవర్టు రాజకీయాలను మానుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు జాటోతు హమ్యానాయక్, మండల కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షులు గిరగానే కుమారస్వామిగౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, నియోజకవర్గ నాయకులు జాటోత్ నెహ్రూనాయక్‌లతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిరాష్ట్రానికి ఆదర్శవంతమైన నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు ధృఢసంకల్పంతో పనిచేస్తుంటే కోవర్టు రాజకీయాలతో కొంతమంది ఆచూకీ తెలవకుండా, అడ్రస్ లేకుండా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్చార్జికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి లపై ఫిర్యాదులు చేయడం పట్ల ఖండిస్తున్నామని తెలిపారు. మచ్చలేని నాయకురాళు పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చేసేందుకు ప్రజల మధ్యకు వచ్చి ప్రజల మన్ననలు పొంది విజయం సాధిస్తే జీర్ణించుకోలేని కొందరు కోవర్టు రాజకీయాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని, నాయకుల మధ్య ఉన్న సమన్వయాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కొంతమంది కుట్రలు చేస్తున్నారని తెలిపారు.

కోవర్టులను అంతమొందించి, అసత్య ఆరోపణలు చేసే వారిని గుర్తించి శిక్షిస్తామని తెలిపారు. కోర్టులు చేసే ఆరోపణలకు భయపడేది లేదని నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులంతా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిల వెంటే ఉంటామని, అండగా నిలబడతామని తెలిపారు. కోవర్టు రాజకీయాలు చేస్తూ తమ మనుగడ కోసం అసత్య ఆరోపణలు చేస్తున్న కోవర్టులు పద్ధతి మార్చుకోవాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్, ముద్దసాని సురేష్, శ్రీరామ్, సంతోష్, రామ్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మొలుగూరి యాకయ్య గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస పరమేష్ గౌడ్, కమ్మగాని నాగన్న గౌడ్, పెనుగొండ రమేష్ లతోపాటు మండల నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటేలో శ్రీ చైతన్యకు బంగారు పతకం

నవతెలంగాణ-పాలకుర్తి



జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన గూడ శ్రీ చైతన్య మొదటి బహుమతి సాధించింది. మండలంలోని లక్ష్మీనారాయణ పురంకు చెందిన గూడ జయలక్ష్మిరవీందర్ గౌడ్ దంపతుల కుమార్తె శ్రీచైతన్య మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరు మహాత్మాగాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల 8వ తరగతి చదువుతూ శ్రీ చైతన్య ఇటీవల ఖమ్మం జిల్లాలో జరిగిన జాతీయ స్థాయి కరాటేపోటీల్లో ప్రతిభను కనబరిచి మొదటిస్థానంలో నిలిచి బంగారుపతకాన్ని కైవసం చేసుకుంది. తండ్రి రవీందర్, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో క్రీడల్లో రాణిస్తున్నానని శ్రీచైతన్య శుక్రవారం తెలిపారు. జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభను కనబరిచి, బంగారు పతకాన్ని సాధించిన శ్రీ చైతన్యను ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

రుద్రమదేవిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక రుద్రమదేవి మ్యాథ్స్ సొసైటీలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మ్యాక్స్ సొసైటీలో వివిధ గ్రామాలకు సంబంధించిన సభ్యురాళ్లకు ఆటలపోటీలు నిర్వహించి గెలిచిన వారికి మెమొంటోలు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ చుంచు జ్యోతి, కార్యదర్శి నీలం కవిత, సీఈఓ, బోర్డ్ డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఈ రోజు కార్యక్రమంలోభాగంగా రుద్రమదేవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం ప్రెసిడెంట్ తాలుక లక్ష్మణ్, ఇన్చార్జి శంకర్, దేవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం



ఈ నెల 16వ తేది ఆదివారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో జరిగే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. శనివారం మండలంలోని నాగారం, మందోని గూడెం, మాణిక్యపురం, పిట్టలోని గూడెం, ఎనబావి, కళ్లెం, సిరిపురం గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు ఆధ్వర్యంలో తాజా మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి , రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిసర దిలీప్ రెడ్డి మండల సమన్వయ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు.

ఈ సమావేశాల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ యువజన, మహిళా, సోషల్ మీడియా నూతన కమిటీలను ఏర్పాటు చేశారు.

రక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- కేవీపీఎస్ మహిళా కో-కన్వీనర్ ఎండి.అతీయ సుల్తానా

నవతెలంగాణ-లింగాలఘణపురం



మహిళలకు రక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కెవిపిఎస్ మహిళా కో-కన్వీనర్ ఎండి.అతీయ సుల్తానా డిమాండ్ చేశారు .శనివారం మండలంలోని కళ్లెంగ్రామంలో ఆశావర్కర్లకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శాలువాలతోసన్మానించారు. ఈసందర్భంగా హ తీయ సుల్తానా మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ఆశా వర్కర్ పని ముగించుకుని ఇంటికి వస్తున్న సందర్భంలో అక్కడఉన్న కామాంధుడు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా నేటి వరకు అతనిపైన చర్య తీసుకోకపోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లు, టీచర్లు, మహిళలు ప్రభుత్వ ఉద్యోగాలు ప్రజాసేవ నిమిత్తం వారు వాళ్ళ కుటుంబాలు వదిలి ప్రజల కోసం పనిచేస్తున్నా వారికి రక్షణ లేకుండా పోయిందన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి వారికి రక్షణ కల్పించాలని కెవిపిఎస్ గా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో మబ్బు ఉప్పలయ్య కానుగంటి విజయ తిపారపు లావణ్య మబ్బు హైమ మబ్బు సుజాత తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సీఎం బహిరంగ సభ స్థలిని, అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. అనంతరం నూతనంగా నిర్మించే ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ కార్యాలయాల పనుల్ని పరిశీలించారు. నియోజక వర్గ అభివద్ధిపై రైతు వేదికగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఈనెల 16 న స్టేషన్‌ఘన్‌పూర్‌కు వస్తున్నారని తెలిపారు. 6 నెలల కాలంలో నియోజక వర్గ ప్రజలపై అభిమానంతో రూ.800కోట్ల విలువైనఅభివృద్ధి పనులకు మంజూరు ఇచ్చి టెండర్లు పిలిచినట్లు పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకంగా తీసుకుని స్వాగతం పలకాలని కోరారు. రాష్ట్రంలో ఇంతవరకు ఏ నియోజకవర్గానికి ఇంతటి మొత్తంగా నిధులు విడుదల కాలేదని తెలిపారు. తక్కువ సమయం ఉన్నందున అధికారులు త్వరితగతిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. అణుశాస్త్రం నుంచి డిఫెన్స్ వరకు ముందంజలో ఉన్నారని పీఎం మోదీ అన్నట్లుగా గుర్తుచేశారు. కలెక్టర్ సూచన మేరకు కిందిస్థాయి అధికారులు పనులు చేపట్టాలన్నారు. రూ.800కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు కలెక్టర్ రిజ్వానాబాషా షేక్ వివరించారు. ఇందులో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, వందపడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల, ఆర్ఎస్ ఘన్‌పూర్ నుంచి నవాబ్ పేట రిజర్వాయర్ కాలువ సీసీ లైనింగ్ పనులు, డీఈఈ కార్యాలయం, 33/11కేవీఏ రాయిగూడెం, ఫతే షాపూర్, కుర్చపల్లి, ఏడుమండలాల్లో ఏడు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకోసం మోడల్‌గా శంకుస్థాపనలు, పంచాయితీ రాజ్ శాఖలో నాలుగు ప్రధాన రహదారులకు శంకుస్థాపన, రూ.2కోట్లతో బంజారాభవన్, రూ.12కోట్లతో ప్రధానజాతీయ రహదారి నుండి తండాలను కలుపుకుని, మచ్చుపహాడ్ వెళ్లే దారికి శంకుస్థాపన, నూతన మున్సిపాలిటీగా ఏర్పాటైన సందర్భంగా లాంఛనంగా ఏర్పాటు, కుడా పరిధిలో పెద్దపెండ్యాల కోటి 74లక్షలు మంజూరి, ఆయిల్ సీడ్స్ ప్రారంభం కలిపి 14 శాఖలకు గానూ 25 సీఎం రేవంత్ రెడ్డితో శంకుస్థాపనలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఏయే శాఖల్లో శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ఉన్నాయో సంబంధిత అధికారులు చురుగ్గా ఉండి, పనులు చేపట్టాలని అన్నారు.

సభకు 40వేలకు జనసమీకరణ జరుగుతుందన్నారు. సమయం తక్కువగా ఉన్నందున భారీ బహిరంగ సభ విజయవంతం చేసేందుకు అధికారు లు చొరవ తీసుకొని పనిచేయాలని కోరారు.

ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఆర్డీఓ డీఎస్.వెంకన్న, జిల్లాస్థాయి అన్నిశాఖల ఉన్నతాధికారులు, ఘనపూర్ కమీషనర్ గొడిశాల రవీందర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలతో సీసీరోడ్డు నిర్మించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండెబోయిన రాజు

నవతెలంగాణ-జఫర్‌గడ్

గ్రామాల్లో చేపడుతున్న సీసీరోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండెబోయిన రాజు అన్నారు. మండలంలోని తమ్మడపల్లి (జి)లో శనివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించారు. అనంతరం రాజు మాట్లాడుతూ ఆర్‌అండ్‌బి సంబంధించి తమ్మడపల్లి (జి) గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం జరుగుతుందని వారం రోజులు గడవక ముందే చాలాచోట్ల సిసి రోడ్లు గుంతలమయంగా మారుతున్నాయని అన్నారు. హడావిడిగా పనులు చేపట్టడంతో సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యతాలోపం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు నిద్రమత్తులో జోగుతున్నారని విమర్శించారు. నాణ్యత లేని రోడ్లు వేయడం వల్ల వల్ల ప్రభుత్వ ధనం వృథా తప్ప ప్రయోజనం శూన్యమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్ నిర్మాణ పనులను నాణ్యతగా పోయించాలని సీపీఐ(ఎం) పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్, నాయకులు పులిలా నాగరాజు, వడ్లకొండ రాజు, రాపర్తి మల్లేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.





ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు







- సీఐటీయూ, ఐద్వా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- మహిళల సమానత్వం దోపిడి విముక్తికై ఉద్యమించాలి

నవతెలంగాణ-జనగామ

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సీఐటీయూ, ఐద్వా ఆధ్వర్యంలో జనగామలో ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో ఆయా రంగాల్లో రాణించిన మహిళలను ఆయా మహిళా సంఘాల ఆధ్వర్యంలో సన్మానించి సత్కరించారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం పురస్కరించుకొని సీఐటీయూ, ఐద్వాసంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో సభను నిర్వహించారు. అనంతరం నాగులకుంట బ్రిడ్జి నుండి నెహ్రూపార్క్ మీదుగా రైల్వే స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు పి.కళ్యాణిలు అధ్యక్షతన నిర్వహించగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్యలు మాట్లాడుతూ మహిళలు సమానత్వం,దోపిడి విముక్తికై ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమాజ మనుగడలో స్త్రీ పాత్ర చాలా గొప్పది అన్నారు. తల్లిగా, చెల్లిగా, ఇల్లాలుగా, శ్రామికురాలుగా ఇలా అనేక బాధ్యతలు నిర్వహిస్తూ ఓర్పు సహనంతో కుటుంబాన్ని ముందుకు నడిపించడంలో అమ్మ పాత్ర మరవలేనిది అన్నారు. కుటుంబ బాధ్యతలు చూస్తూనే వివిధ వత్తులలో డాక్టర్‌గా , యాక్టర్‌గా , కలెక్టర్‌గా, టీచర్‌గా , పోలీసుగా, సైన్యంలో, గగనతలంలో సైతం మహిళలు ఎందెందు వెతికినా కనబడతారని కొనియాడారు.

ప్రపంచవ్యాప్తంగా మహిళలు తమ హక్కుల కోసం పోరాడిన రోజు మహిళా దినోత్సవం అని, మహిళల పై పని భారాన్ని తగ్గించాలని , సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మహిళా హక్కులకోసం పోరాటాలు నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు చైతన్యంతో ఆనాడు పోరాటాలు నిర్వహించి మహిళలకు ఓటు హక్కు, కార్మిక చట్టాల సాధన లాంటి అనేక హక్కులు నాడు సాధించుకున్నారని తెలిపారు. ఆ పోరాటాల వల్లనే నేడు ప్రపంచవ్యాప్త మహిళా దినోత్సవంగా మారిందని తెలియజేశారు. ఆధునిక కాలంలో మహిళలు మళ్లీ బానిసత్వంలోకి నెట్టివేయబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వరకట్న వేధింపులు, అత్యాచారాలు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం ఇలా అనేకం నేటి ఆధునిక రూపాలను తెలియజేస్తున్నాయన్నారు. భారతదేశంలో మహిళలు, పిల్లలపై హింస ఆందోళన కలిగించే స్థాయిలోకి వెళ్ళిందన్నారు. సగటున ప్రతి 15 నిమిషాలకు ఒక అత్యాచారం మహిళలపై జరుగుతుందన్నారు. పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు,మానసికవేధింపులు రోజురోజుకు తీవ్రతరం అవుతున్నాయన్నారు. మహిళాచట్టాలను పకడ్బందీగా అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. మూడింట ఒక వంతు మంది మహిళలు గృహహింసకు గురవుతున్నారని అనేక గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. ప్రతి జిల్లాకు ఫాస్ట్ ట్రాక్‌కోర్ట్‌ను ఏర్పాటు చేసి మహిళలకు భద్రత, భరోసా కల్పించాలన్నారు. రాబోవు రోజుల్లో మహిళలు తమహక్కులకోసం దోపిడిరహిత సమాజం కోసం ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఐద్వా నాయకులు చీర రజిత, మోకు భవాని, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు సుదగాని సుమ, నిర్మల, మమత, అంజమ్మ, నవనీత, బండ రామ, శ్రీలత, లక్ష్మి, కవిత, మనీ, జయ, సుగుణ పాల్గొన్నారు.

ఆర్టీసీ జనగామ డిపోలో...

అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారని ప్రముఖ వైద్యురాలుడాక్టర్ ప్రీతి దయాళ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జనగామ డిపోలో మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ప్రీతిదయాళ్ హాజరై మహిళా సిబ్బందిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా, జనగామ-సూర్యాపేట, జనగామ-హన్మకొండ, జనగామ-సిద్దిపేట, జనగామ-హైదరాబాద్ రూట్లలో రెగ్యులర్‌గా ప్రయాణించే మహిళా ప్రయాణికులను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా, డిపోలో మహిళా సిబ్బందికి గౌరవప్రదమైన గుర్తింపును అందిస్తూ, ఆటపాటలలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు బహుమతులు ప్రదానం చేశారు.ముఖ్య అతిథి డాక్టర్ ప్రీతిదయాళ్ మాట్లాడుతూ మహిళలు ఈరోజు ప్రతి రంగంలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. వారి కృషి, పట్టుదల అభినందనీయమైనది అన్నారు. ఉద్యోగం, కుటుంబ బాధ్యతలు సమతూగిస్తూ మహిళలు అద్భుతమైన జీవన విధానం సాగిస్తున్నారని కొనియాడారు. అదే విధంగా ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎస్. స్వాతి, అసిస్టెంట్ మేనేజర్లు, సూపర్వైజర్లు ఎస్.హుస్సేన్, కె.రవీందర్, వై.యాదమణి రావు, ఆఫీస్ సూపరింటెండెంట్, హరిలాల్, అకౌంటెంట్, ఎం.సమ్మయ్య సిబ్బంది పాల్గొన్నారు.

పాలకుర్తి : మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లావుడియా మంజుల, కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నల్ల అండాలు తోపాటు నియోజకవర్గంలోని మహిళా కాంగ్రెస్ అధ్యక్షులను, నియోజకవర్గాల అధ్యక్షులను, బ్లాక్ మహిళా అధ్యక్షులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలను గౌరవించుకునేందుకు మహిళా దినోత్సవం ముఖ్యం కాదని ప్రతి రోజు మహిళలను గౌరవించినప్పుడే మహిళా సమాజానికి గౌరవ దక్కుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే సబ్సిడీ గ్యాస్ పథకాలను ప్రవేశపెట్టారని, మహిళా సాధికారత కోసం ప్రభుత్వం మహిళా శక్తి పథకానికి శ్రీకారం చుట్టి కోటీశ్వరులను చేసేందుకు కత నిశ్చయంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, నియోజకవర్గ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్ లతోపాటు మండల నాయకులు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించినప్పుడే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది

సమాజంలో మహిళలను గౌరవించినప్పుడే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన గంట రవీందర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకున శుక్రవారం మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ లో పాలకుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, ఎస్సై లింగారెడ్డి సతీమణి మేకల నిర్మలాదేవి, పోలీస్ కానిస్టేబుల్ అశ్వినీలను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంటా రవీందర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక, సామాజిక రంగాల్లో రాణించాలన్నారు. మూఢనమ్మకాల నిర్మూలన కు మహిళల పాత్ర కీలక మన్నారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, మహాత్మ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు, తమ్మి మధు, యాకయ్య, హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.







కొడకండ్ల : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ కుమార్ ఆధ్వర్యంలో అంగన్వాడి ఆశ గ్రామపంచాయతీ సిబ్బంది బ్లాక్ గ్రా మహిళలకు శాలువాలతో సన్మానించి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ మహిళ లేనిదే సష్టి లేదని మహిళలు అన్ని రంగాల్లో అభివద్ధి చెందినప్పుడే ఆ కుటుంబం కూడా అభివద్ధి చెందుతుందన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ క్రమశిక్షణ తప్పితే చర్యలు తప్పవు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



కాంగ్రెస్ పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని, పార్టీలో ఉంటూ క్రమశిక్షణ తప్పితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చర్యలు తప్పవని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈనెల16న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడారు. భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులను తరలించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. కొందరూ పార్టీలో ఉండి, పార్టీ లైన్ దాటి మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల పార్టీ అ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడ్డుకుంటామని కొందరూ నాయకులు అనడం సరికాదన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా, మండల పార్టీ బాధ్యులు, జిల్లా పార్టీ బాధ్యులకు చెప్పకుండా, ఇష్టానుసారంగా పార్టీపై విషం కక్కితే, పార్టీనుంచి బహిష్కరిస్తామని అన్నారు. పార్టీ కార్యక్రమాలను తప్పుదోవ పట్టించకుండా చూడాలని కోరారు. అందరం కలిసికట్టుగా ఈనెల 16న జరిగే ముఖ్య మంత్రి సభకుభారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. మహిళా దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ 5మహిళా నాయకులు బొల్లు లక్ష్మీ, గాదె అరుణ, నారగోనిసరితను శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో చింతకుంట్ల నరేందర్ రెడ్డి, పోగుల సారంగపాణి, బూర్ల శంకర్, నీల గట్టయ్య, అంబటి కిషన్ రాజు, కొలిపాక సతీష్, చింత ఎల్లయ్య, సింగపురం వెంకటయ్య, పెసరు సారయ్య, గాండ్ల రాజు, సంపత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటున్న 'సఖి'

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ సఖి కేంద్రం ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటూ వారి వారి కుటుంబాల వద్దకు చేరుస్తూ అందరి మన్ననలు పొందుతోంది. సొసైటీ ఫర్ యాక్షన్ విత్ రూరల్ పూర్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ సఖీ కేంద్రానికి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖఅధికారి పర్యవేక్షణలో విధుల నిర్వహణ కొనసాగుతోంది. మహిళల, వృద్ధుల జీవితాల్లో వెలుగులు నింపాలననే సదుద్దేశంతో అప్పటి జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి 2019 జనవరి 26న పట్టణానికి ఆనుకొని వడ్లకొండ రోడ్డులో ఉన్న నీటిపారుదలశాఖ కార్యాలయాల సముదాయంలో ప్రారంభించారు. ఆపదలో ఉన్న మహిళలకు ధైర్యాన్నిస్తుంది. ఆశ్రయాన్ని కల్పిస్తుంది. ఇప్పటివరకు దాదాపు 1000కి పైగా కేసులను పరిష్కరించిన సఖి కేంద్రం వద్దమరో 120కేసులు ప్రాసెస్ లో ఉన్నాయి. ఇప్పటివరకు 283 మంది ఆపదలో ఉన్న మహిళలకు ఆశ్రయం కల్పించారు. 447 కేసుల్లో న్యాయ శాఖ సహాయాన్ని తీసుకున్నారు. 77 కేసుల్లో వైద్య సహాయాన్ని పొందారు. 442 మందికికౌన్సిలింగ్ ఇవ్వడంద్వారా కుటుంబాల్లో రేగిన కలతలను పరిష్కరించారు.

సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులు వాయిదా



నవతెలంగాణ-మరిపెడ

సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు కొన్ని అనివార్య కారణాల రీత్యా వాయిదా పడినట్లు సీపీఐ(ఎం)మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మదు సూదన్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 9 నుండి13 వరకు జరిగే సీపీఐ(ఎం) శిక్షణ తరగతులు తాత్కాలికంగా వాయిదా పడినట్లు మధు తెలిపారు. తదుపరి తేదీలను త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు గమనించవలసిందిగా ఆయన కోరారు.

మున్సిపల్ మహిళా కార్మికులకు సన్మానం



నవతెలంగాణ-మహబూబాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సీపీఐ(ఎం) టూ టౌన్ కమిటీ, కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ మహిళా కార్మికులకు శనివారం మహబూబాబాద్‌లో అంబేద్కర్ సెంటర్‌లో శాలువా కప్పి సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుడ్డెల రాంమూర్తి, పట్టణ నాయకులు దేవత్ హేమానాయక్, టూ టౌన్ కమిటీ సభ్యులు మందుల మహేందర్, రషీద్, గుండు సురేష్‌లు పాల్గొని సన్మానం చేశారు. మహిళా సన్మాన గ్రహీతలు మాట్ల సైదమ్మ, కొరివి యాకమ్మ, మంద సరిత, గాజుల వెంకటమ్మ, కారపాటి యశోధ, ఏసరపు సుజాత, గద్దల శ్రీలత, కనకమ్మ కేతమ్మ, గజ్జల యలేంద్ర, సరిత తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కుల కోసం పోరాటాల్లోకి రావాలి



- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళా హక్కుల కోసం పోరాటంలోకి రావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ కోరారు. శనివారం సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ సభ పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళలు పెద్ద ఎత్తున పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు. స్త్రీ లేనిదే జననము లేదు. స్త్రీ లేనిదే గమనం లేదు. స్త్రీలేనిదే సృష్టిలో జీవం లేదు. స్త్రీలేనిదే అసలే సృష్టే లేదు. అలాంటి స్త్రీ నేటికీ సమానత్వాన్ని అందుకోలేక పోతుందన్నారు. ఆధునిక యుగంలోనూ అడుగడుగునా అవమానం, వివక్ష కొనసాగుతున్నది. గృహిణి లేకుండా ఇల్లు నడవడం అసాధ్యం అయినప్పటికీ మహిళా తన ప్రాముఖ్యతను నిరూపించుకోవాల్సి వస్తుంది. చాలామంది మహిళలు ఇప్పటికీ పురుషుల నిర్ణయాలపైనే ఆధారపడవలసి ఉంది. 1910 నుండి అంటే 115 సంవత్సరాల నుండి మొదలైన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా మహిళలు ప్రతి సంవత్సరం మార్చి 8న నిర్వహిస్తూ మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జరుగుతున్న పోరాటాల్లో పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం సనాతన ధర్మం పేరా మళ్లీ మూఢాచారాలను, మూఢనమ్మకాలను, సతీసాగమనం. మనుధర్మ శాస్త్రం, వితంతు విధానం లాంటి శిరోగమన విధానాలను తీసుకురావాలని చూస్తుందని తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళల మీద పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయని ముఖ్యంగా దళిత గిరిజన మహిళలపై డాక్టర్లు, మేధావులు, రచయితలపై అత్యాచారాలు, దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా విఫలమయ్యాయని విమర్శించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు, పట్టణ కమిటీ సభ్యులు చాగంటి భాగ్యమ్మ, కుమ్మరి కుంట్ల నాగన్న, బానోతు వెంకన్న, బేతమల్ల విజయ, పంజాల ఉపేంద్ర, యమగాని వెంకన్న, అధిక సంఖ్యలో 300 మంది మహిళలు పాల్గొన్నారు.

అడుగంటిన భూగర్భజలాలు..!







- రబీకి అందని సాగునీరు
- ఎండుతున్న పంట పొలాలు..
- ఆందోళనలో రైతన్నలు
- చెరువులు కుంటలు నింపాలి
- రైతు సంఘం డిమాండ్

నవతెలంగాణ-మరిపెడ

కాళేశ్వరం ద్వారా సరఫరా చేస్తున్న సాగునీటి జలాలు చివరి ఆయకట్ట వరకు చేరుకోక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈనేపథ్యంలో రబీలో సాగుచేసిన పంట పొలాలకు నీరు లేక పొట్ట కొచ్చిన పొలాన్ని రైతులు వదిలేస్తున్న వైనం నెలకొంది. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో పలు గ్రామాలలో తవ్విన ఎస్సారెస్పీ సాగునీటి కాలువలు పూర్తిస్థాయిలో పనిచేయడం లేదు. దీంతో పైనుంచి నీరు విడుదల చేసిన కాంట్రాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యంతో కాలువలు పూడికపోవడంతో నీరు చివరి ఆయకట్టు వరకు నీరుచేరని పరిస్థితి ఏర్పడింది. మండలంలోని వీరారం రెవెన్యూ గ్రామపంచాయతీ పరిధిలో దారుణంగా నీటి ఎద్దడి ఏర్పడింది. బొత్తల తండా, వెంకట్యానాయక్‌తండా, దుబ్బ తండా, బాల్య తండా, అచ్చు తండా, అజ్మీర తండాల పరిధిలో కలిమికుంట, జమ్మికుంట, వీరసముద్రం, జువ్వి కుంటలు ఉన్నాయి. ఇందులో కలిమికుంట, జమ్మికుంట చెరువులకు గత వర్షాకాలంలో చెరువులకు గండిపడి చుక్కనీరు లేకుండా ఆకేరువాగులో కలిసిపోయాయి. వీటికింద సుమారు 400 ఎకరాల వ్యవసాయానికి తీరని సాగునీటికొరత ఏర్పడింది. దీంతో 1020 మంది రైతులు 1168 ఎకరాలలో వానాకాలం వరి సాగు చేయగా, మళ్లీ యాసంగిలో 600 ఎకరాలకు పైగా పంట కోసం రైతులు నాట్లు పెట్టారు. మార్చి నెల నుండి ఎండలు దంచి కొట్టడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎనిమిది ఖండాల లోతు బావి తవ్వినా నీళ్లు లేక పొలం వదిలేశా...



నాకు వీరారం గ్రామ శివారులో మూడెకరాల వ్యవసాయ భూమి ఉందని పంట సాగుకు నీరు లేక పొట్ట కొచ్చిన పొలాన్ని గొర్రెలకు, పశువులకు మేతకు వదిలేసినాని వ్యవసాయంపై ఆశలు సన్నగిల్లాయని రైతు గుండె మైసయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రూ.రెండు లక్షల ఖర్చు చేసి వైన్ క్రేన్ తో 8 ఖండాల లోతు తన బావి తవ్వినా నీరు సరిపోవడం లేదని తెలిపారు. వ్యవసాయ పెట్టుబడులకు సుమారు రూ.50 వేలు ఖర్చు చేసి యాసంగిపొలం నాటుపెట్టినా నీరు లేక వదిలేసినట్లు రైతు గుండెలు పగిలేలా వాపోతు ఆందోళన చెందారు. మా గ్రామానికి కాలువల ద్వారా సుక్క నీరు రావడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎస్సారెస్పీ కాలువలను పూర్తిస్థాయిలో తవ్వించి సాగునీరుకు నీరందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా.

-గుండె మైసయ్య, రైతు వీరారం

కుంటల చెరువులు నింపాలి...



గత ప్రభుత్వ కాలంలో కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన కాలువలు నాసిరకంగా అసంపూర్తికంగా ఉన్నాయని పెండింగ్ పనులను పూర్తి చేసి మండలంలో ఉన్న అన్ని గ్రామాల చెరువులు, కుంటలకు సాగు నీరు అందించి రైతులను ఆదుకోవాలి. గత వర్షాకాలంలో గండ్లు బడి చెరువుల కుంటల లలో నీరు లేక ఎడారిగా మారాయన్నారు. గండిపడిన చెరువులకు మరమ్మతులు చేసినట్లయితే నీటి కొరత ఏర్పడేది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సారెస్పీ కెనాల్ రైట్ లెఫ్ట్ కాలువలు పూడికతీత తీయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిచ్చిచెట్లు ముళ్లకంచెలతో కాలువలన్ని నిండిపోయాయని అధికారులు కాలువలపై పర్యవేక్షణ లేక అసంపూర్తికంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కాలువలకు మరమ్మతులు పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

-కందాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి తెలంగాణ రైతు సంఘం

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పెండింగ్ పనులు పూర్తి చేస్తాం..



మరిపెడ మండలంలోని వీరారం రెవెన్యూ గ్రామ వ్యవసాయ రైతులకు నీరు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి బాధాకరమన్నారు. గత ప్రభుత్వం కాలంలో ఎస్సారెస్పీ కాలువలు పూర్తి స్థాయిలో పనులు చేయలేదని అనేక దుక్కుల్లో పెండింగ్‌లో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు అధికారులతో కలిసి కాలువలను పరిశీలించడం జరిగిందన్నారు. మధ్య మధ్యలో రాళ్ల గుండ్లు ఉండటంవల్ల గత కాంట్రాక్టర్ పనులు చేయకుండానే వదిలేసినట్లు తెలిపారు. గతంలో ఈకాలువలు పెండింగ్ పనులు పూర్తి చేయడానికి ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా రూ.15 లక్షల అంచనాలతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఆపెండింగ్ పనులు పూర్తయితే తప్ప వీరారం రెవెన్యూ గ్రామాలకు సాగునీరు అందదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే, మంత్రుల సహకారంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

-పెండ్లి రఘువీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

మహిళలు లేనిదే సమాజానికి పురోగతి లేదు



- ఐద్వా సీఐటీయూ ఆధ్వర్యంలో ..
- ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు.

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని సీఐటీయూ ప్రజా సంఘాల కార్యాలయంలో కేసముద్రం మండల ఐద్వా కార్యదర్శి వేల్పుగొండ సావిత్రి, అంగన్‌వాడీ సీఐటీయూ మండల నాయకురాలు కట్కూరి లలిత ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి గాడి పెల్లి ప్రమీల ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు లేనిదే సమాజానికి పురోగతి లేదని ఎన్నో వీరోచిత పోరాటాల్లో మహిళలు పాల్గొని పోరు చరిత్రను నిర్మించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోరాటం స్ఫూర్తితో శ్రామిక మహిళల హక్కుల కోసం ఉద్యమించాలనిన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి 115 ఏళ్ల చరిత్ర కలిగి ఉందని తెలియజేశారు. అంతకన్నా ఎక్కువ చరిత్ర ప్రపంచవ్యాప్తంగా మహిళల పోరాటాలకు ఉందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోరాట స్ఫూర్తితో సమాజంలో గౌరవంగా జీవించడం కోసం. ఉపాధి కోసం పని భద్రత కోసం సమాన పనికి సమాన వేతనాల కోసం శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా మహిళల హక్కుల కోసం పురుషులను కలుపుకొని ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై అత్యాచారాలకు మానభంగాలకు పాల్పడుతున్న వారి పట్ల కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరి, సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు, సీఐటీయూ సీనియర్ నాయకులు చాగంటి కిషన్, కేవీపీఎస్ మండల కార్యదర్శి ఎల్లయ్య, మహిళా సంఘాల నాయకురాళ్లు ఎం.రజిని జె.లలిత, పి.నాగేంద్ర కొంగర సౌందర్య, కవిత, డి.కేతమ్మ వెంకటమ్మ, మాధవి, సత్తమ్మ, యాకమ్మ, సుజాత, సుగుణ సుమలత, లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



- ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శి మెరుగు అశోక్
- పూర్వ విద్యార్థుల సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్

మార్చి 23వ తేదీన హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో జరిగే ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శి మెరుగు అశోక్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు అనేక ఉద్యమాల్లో పాల్గొని అక్రమ కేసులను సైతం ఎదుర్కొంటున్నారరన్నారు. గతంలో ఎస్ఎఫ్ఐలో పనిచేసిన నాయకులు ఒక సమ్మేళనంగా ఏర్పడడం మంచి శుభ పరిణామమని తెలిపారు.. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం, లక్ష్యాలతో ఏర్పడ్డ ఎస్ఎఫ్ఐ సంఘంలో విద్యార్థుల సమస్యల కోసం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ నాయకులు ఉద్యమించినట్లు తెలిపారు. గత ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహబూబాబాద్ డివిజన్ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమించారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఈసంపల్లి బాబు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివ, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు బోడ లక్ష్మణ్, మేకల కుమార్, కిషన్, రామకృష్ణ, సుధాకర్, వెంకన్న, యుగేందర్, కిరణ్, రజాక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జ్యోతిబసు, పట్ల మధు జిల్లా నాయకులు సింహాద్రి, రాకేష్, వీరేంద్ర, వాసు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌శాఖలో మహిళా సిబ్బందికి ప్రత్యేక స్థానం

- ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళ సాధికారికతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో, అన్ని పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందితో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీస్ సిబ్బందికి అధికారులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, జిల్లా పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్‌లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస, వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీస్ అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు, రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మహిళా సిబ్బందికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



మహిళలు తమ హక్కుల కోసం పోరాడాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం తాళ్ల పూసపల్లి, గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శి, నాగ లక్ష్మి శ్రామిక మహిళలను శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న మాట్లాడుతూ శ్రామిక మహిళ, అంగన్‌వాడీ వర్కర్స్, ఆశా కార్యకర్తలు, ఐకేపీ, వీవో, వ్యవసాయ కూలీలు, పంచాయతీ సిబ్బంది మహిళలు తమ హక్కుల కోసం పోరాడాలని మహిళా దినోత్సవ స్ఫూర్తిని కొనసాగించాలని మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో శాఖ కార్యదర్శి మాదశ్రీనివాస్, టి.శేఖర్, ముల్క ఉపేంద్ర, బత్తుల రామతార, కందుకూరి.కొండలమ్మ, మెంతు పద్మ తీగలసునీత, మండల. నాగమ్మ ధర్మారపు. ఉపేందర్, కొత్త మల్లమ్మ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మండలంలోని అమ్మాపురం గ్రామంలో రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామ మహిళ పంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ మహిళలను ఘనంగా సన్మానించారు. అనంతరం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు స్వశక్తితో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కొత్త అరుణ, జనగం యాకమ్మ, కొమురెల్లి రోజ, విజయ తదితరులు పాల్గొన్నారు.

నవ సమాజానికై మహిళలందరూ ఉద్యమించాలి



నవతెలంగాణ-గార్ల

మరింత స్వేచ్ఛ కోసం, వివక్షత, భయం లేని నవ సమాజ స్థాపనకై మహిళలు అందరూ ఉద్యమించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత, అలువాల సత్యవతిలు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మంగపతి రావు భవనంలో భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో మల్లెల నాగమణి అధ్యక్షతన శనివారం నిర్వహించిన వేడుకలలో వారు మాట్లాడారు. నేటి ఆధునిక యుగంలో మహిళలు అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్రాల వెనుక ఎందరో మహిళ అమరవీరుల త్యాగాలు దాగి ఉన్నాయన్నారు. ప్రపంచంలో ఏ పోరాటం అయినా మహిళల భాగస్వామ్యం తోనే విజయం సాధించాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళల తమ శక్తితో తెచ్చుకున్న స్ఫూర్తినిచ్చే రోజని చెప్పారు.నాటి పోరాటయోధురాళ్లను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా మేకల లీలమ్మాను శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి రమా, కె.సుజాత, వి.ఈశ్వరమ్మ, నీలా, బుజ్జి, నాగమణి, బి లక్ష్మి, హైమా, పద్మ, బి.కమలా, దుర్గా, ఉషా, శ్రీలక్ష్మి, వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

మహిళా ఉద్యోగులకు సన్మానం



నవతెలంగాణ-తొర్రూర్

మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణ కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులు, స్కావెంజర్, వంట వర్కర్లను పాఠశాల ఉపాధ్యాయులు టి.రాయిలు, ఎస్‌కె దర్గా హుస్సేన్‌లు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాలు ఎం.శారదా దేవి మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు మిగతా మహిళాలను సన్మానం చేయడం మహిళాల పట్ల ఉపాధ్యాయులకు వున్న గౌరవం, మర్యాదలకు నిదర్శనమన్నారు. సన్మానం పొందిన మహిళా ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సీహెచ్.హైమావతి, హెచ్.విమలాదేవి, రేణుక, మౌనిక, మమత, పల్లవి, మహిళా స్కావాంజర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ దివాస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం

ఈ నెల 9వ తేదీన హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పైన అంబేద్కర్ విగ్రహం ఎదుట తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు జరిగే ప్రతిజ్ఞ దివాస్ కార్యక్రమానికి మండలంలోని తెలంగాణ ఉద్యమ కారులు అందరు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ ఫోరం మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ట్యాంక్ బండ్ పైన మిలియన్ మార్చ్ 2011 లో లక్షలాదిగా వచ్చి ఉద్యమ స్ఫూర్తిని కనబర్చిన రోజును గుర్తు చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతి ఉద్యమ కారులకు స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, ఉద్యమ కారుల సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని, నెలకి రూ.25,000 వేల పెన్షన్ ఇవ్వాలని, ఉద్యమ కారులకు ఉచిత బస్సు, రైలు పాస్‌లు ఇవ్వాలని, సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ శాసనసభ సమావేశాలు త్వరలో జరుగుతున్న క్రమంలో ఉద్యమ ఆకాంక్షల్ని నెరవేర్చుకొనుట కొరకు జరుగుతున్న కార్యక్రమంలో ఉద్యమ కారులు పాల్గోనాలని కోరారు. ఈసమావేశంలో మండల గౌరవ సలహాదారు రెంటాల బుచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యాదర్శి వస్నం రామారావు, కోశాధికారి కాసం ఉప్పల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మీసాల వెంకటయ్య, కార్యదర్శి కాడబోయిన వెంకన్న, గుండాల శ్రీనివాస్, భీమన పల్లి యాదగిరి, జెల్లి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

నవతెలంగాణ-మహబూబాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మార్చి 8 2025న స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాకర్స్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి వడ్డేపల్లి సునీత దేవి అధ్యక్షత వహించగా వివిధ రంగాలకు చెందిన 8 మంది మహిళలను సన్మానించారు. సన్మాన గ్రహీతలు కె.గిరిజ , స్కూల్ అసిస్టెంట్ జడ్పీహెచ్ఎస్ గర్ల్స్, ఆంగోతు పద్మ అంగవాడీటీచర్, ఆశ వర్కర్లు ఆర్.రమాదేవి, తప్పెట్ల కళ్యాణి, ఎస్.రమాదేవి, ఆర్టీసీ ఉద్యోగి, దండెం మణి ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ ఆర్టో ఆఫీసు, మునిసిపల్ స్వీపర్లు పుచ్చకాయల లక్ష్మి, విమల మొదలగు వారిని సన్మానించారు ఈసందర్భంగా మహిళా ప్రతినిధి సునీత ప్రసంగిస్తూ మహిళల అభ్యున్నతి కోసం చేసే చట్టాలు అమలైతేనే మహిళ లకు న్యాయం జరుగుతుందనిన్నారు. అదేవిధంగా అత్యాచారాలు, భ్రూణ హత్యలు ఇంకా జరుగుతూ మహిళలకు అన్యాయం జరుగుతుందన్నారు. మాటల్లో కాకుండా చేతుల్లో ప్రభుత్వాలు పని చేస్తే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ , అధ్యక్షులు ఎస్.వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, గౌరవ సలహాదారులు మైస నాగయ్య, ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాస్, కమిటీ బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, పులి దామోదర్, మేడ వెంకటేశ్వర్లు, రాచకొండ ఉపేందర్ పెద్ది వెంకన్న, భిక్షంలు పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-రేగొండ

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో శనివారం జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి శాలువాలతో సత్క రించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు మాట్లా డుతూ మహిళ సాధికారత ఈ సమాజ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని ఈరోజు దేశ మొదటి పౌరురాలుగా ఒక మహిళ రాష్ట్ర పతిగా వ్యవహరించడాన్ని అభి నందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజేందర్, మహిళా ఉపాధ్యాయులు మానస విజయ సరిత పద్మ అశోక్ సాగర్ సందీప్ ప్రవీణ్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.



ఫ్రొబెల్ మోడల్ హైస్కూల్లో మహిళా దినోత్సవం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పేరెంట్స్ ఈ వేడుకల్లో పాల్గొని వారు సమాజానికి ఎలా తోడ్పడాలి పిల్లల పట్ల ఎలా ఉండాలి విద్యార్థులను ఎలా తయారు చేయాలో తమ తమ ఉపన్యాసం ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ మహిళలు ఎక్కడ ఉంటే అక్కడ సరస్వతి సంపద ఉంటుందని మహిళలుగా పుట్టడం ఈ రోజుల్లో అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పబ్బ శంకర్ పాఠశాల డైరెక్టర్ లు ఎల్ యాదగిరి జగన్ తదితరులు పాల్గొన్నారు.



అర్బన్ మహిళలకు 'ఉపాధిహామీ'ని అమలు చేయాలి

ఐద్వా, సీఐటీయూ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పట్టణ (అర్బన్) ప్రాంతాల్లో శ్రామిక మహిళలకు నిర్మాణ రంగంలో ఉపాధి చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ప్రధాని నరేంద్ర మోడీని ఐద్వా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి ఎస్ ప్రీతి, సిఐటియు జిల్లా కార్యదర్శి చెన్నూరి రమేష్ డిమాండ్ చేశారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో ఐద్వా, సీఐటీయూ,డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ,ఎన్పిఆర్డి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు నాయకుడు రాజయ్య అధ్యక్షతన మహిళా దినోత్సవ సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు... అసంఘటిత రంగంలోని శ్రామిక మహిళలకు కేంద్రలోని నరేంద్రమోడీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నీరుగార్చేలా ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఉపాధిహామీ బడ్జెట్ కేటాయింపు తగ్గించేశారని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం హామీలు అమలు చేయకపోతే శ్రామిక మహిళా లోకం గలమెత్తనున్నదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రతినిధులు ఆతుకూరి శ్రీకాంత్,లక్ష్మి, ఆకుదారి రమేష్, గడప శేఖర్, జ్ఞానేశ్వరి, కుమ్మరి రాజు, ఉషారాణి, కవితా తదితరులు పాల్గొన్నారు.



యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

మహిళా సాధికారతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలల సమక్షంలో కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి,మాజీ కౌన్సిలర్లు కురిమిళ్ళ రజిత, చల్ల రేణుక,ఉడత సరోజన, ఎంపీటీసీ జారి మహేశ్వరి,ఉపసర్పంచ్ మమత, మాలతి, సరస్వతి, ఉపాధ్యాయునులు నజియా,భార్గవి తదితరులను సన్మానించారు.

తెలంగాణ ప్రజాఫ్రంట్ ఆధ్వర్యంలో...

విద్యతోనే మహిళా సాధికారత లభిస్తుందని తెలంగాణ ప్రజా ఫ్రంట్ మహిళ నాయకురాలు కూడుమేత సరస్వతి,బొమ్మెర రాజేశ్వరిలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని భాతాల రాజన్న భవన్లో తెలంగాణ ప్రజాఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం జిల్లా కో కన్వీనర్ దుబాసి పార్వతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మహిళా నాయకురాలు కుడుమేత సరస్వతి,బొమ్మెర రాజేశ్వరిలు మాట్లాడారు. కార్యక్రమంలో మహిళ నాయకురాలు బూడిద లావణ్య, లెంకలపల్లి లక్ష్మి,గన్నారపు మల్లిక,బల్ల సునీత,చింతల రజిత,ఎద్దు పుష్ప, జంబూజి పద్మ,తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు పీక కిరణ్,దారకొండ శంకర్, అయితే బాపు,బడతల వెంకటస్వామి, మంథని మల్లేష్,పోలోజి సత్యనారాయణ, అక్కల బాపు యాదవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి పాఠశాలలో...

అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళా సాధికారత సాధించాలని డాక్టర్ పి దివ్యసింగరేణి పాఠశాల ప్రిన్సిపాల్ ఝాన్సీ, అడ్వకేట్ ప్రియాంక,పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలోని సింగరేణి పాఠశాలలో 25వార్డ్ ఇంచార్జీ ఖ్యాతరాజు సతీష్ అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ డాక్టర్ దివ్య, ప్రిన్సిపల్ ఝాన్సీ, అడ్వకేట్ ప్రియాంక,సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ పాల్గొని మాట్లాడారు. ముందుగా పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం మహిళలను సన్మానించారు.కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయురాళ్లు చంద్రకళ, సునీత, సిపిఐ నాయకులు శ్రీకాంత్,జోసెఫ్,యాకూబ్ పాషా, రజిత, సంధ్య, చందన, స్వప్న, లావణ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను మరువ కూడదు : పద్మాలత

ఉద్యమకారులను మరువ కూడదని సింగరేణి సేవా సంస్థ ఉపాధ్యక్షురాలు పద్మలత తెలిపారు.శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సిఆర్ నగర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సింగరేణి సేవా సంస్థ ఉపాధ్యక్షురాలు పద్మలత ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారురాలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు భారతమ్మను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పద్మాలత మాట్లాడారు. కార్యక్రమంలో అనూష,విజయ,రాజేశ్వరి,మాధవి,లక్ష్మి స్పందన పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం





నవతెలంగాణ-ములుగు

కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ములుగు మండల కార్యదర్శి జన్ను దేవేందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య ఆధ్వర్యంలో శనివారం భూపాల్‌నగర్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఎన్ఎం ధరంసోతు దేవమ్మని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల కార్యదర్శి జన్ను దేవేందర్, జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య మాట్లాడుతూ భూమితో పాటు సమస్త ప్రకృతిని స్త్రీమూర్తిగా ఆరాధిస్తూ గౌరవిస్తారని మనం భారతీయుల మాతృ దేవోభవ అని దైవంగా పూజిస్తాం అన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే రాణించని రంగం అంటూ ఉన్నదనీ అతిశక్తి కాదు తల్లిగా గృహినిగా ఆమె అందించే సేవలు అమూల్యమైనవని వెలకట్టలేనివని అన్నారు. అనంతరం గ్రామంలో మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అంకం మాధవి, సబ్బుల నాగమణి, స్వాతి పాల్గొన్నారు.

మహిళలు ప్రతి రంగంలో రాణించాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్

మహిళలు ప్రతి రంగంలో అగ్రగామిగా రాణించి ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి మంచి పేరు తీసుకురావాలనీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ములుగు మండలం జంగాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మహిళ గ్రామ సభ నిర్వహించగా ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవిచందర్ మాట్లాడుతూ ముందుగా మహిళ మణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి సీతక్కని ఆదర్శంగా తీసుకుని ప్రతి మహిళ కూడా తాము చేస్తున్న పనిలో ఒడిదొడుకులు ఎదుర్కొని ముందుకు సాగాలని, ప్రతి మహిళా మూర్తికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క జంగాలపల్లి గ్రామ మహిళలకు ,జిల్లా మహిళలకు ,అధికారులకు ఫోన్ ద్వారా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులు అందించి మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్, డిడబ్ల్యూఓ సూచన శిరీష,ఎంపిడిఓ రామకష్ణ, ఎంఈఓ సామల శ్రీనివాసులు, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా,జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కునూరు అశోక్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు జగన్నాథం, ఇంచర్ల పిఎసిఎస్ వైస్ చైర్మన్ సాంబయ్య ,మాజీ సర్పంచ్ శ్రీదర్,తదితర అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మహిళకు గౌరవం

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, దాని ద్వారా రాష్ట్రంలో మహిళలకు సరైన గౌరవం దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. మహిళామూర్తులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుండి మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తుంది అని అన్నారు. ఇందిరా మహిళాశక్తి ద్వారా మహిళలకు మెరుగైన ప్రమాణాలు కల్పిస్తున్నామన్నారు.

ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి గ్యాదరి రమాదేవి

ప్రతి మహిళ మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలనీ అప్పుడే స్త్రీకి సాధికారత లభిస్తుందనీ జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి గ్యాదరి రమాదేవి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్టియు భవన్లో ఎస్టియు జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఎస్టియు జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఏం హేమలత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి గ్యాదర్ల రమాదేవి హాజరై మాట్లాడారు. స్త్రీకి సాధికారిక పూర్తిస్థాయిలో లభించినప్పుడే సమాజం అభివృద్ధి మార్గంలో నడుస్తుందని, అందుకు ప్రతి మహిళ ధైర్యం ఆత్మవిశ్వాసంతో ఎందుకు సాగాలన్నారు. తదుపరి ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శిరప సతీష్ కుమార్ ఏళ్ల మధుసూదన్‌లు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందుంటుందని స్త్రీ పురుషులు ఇద్దరు సమానులైన స్త్రీ పాత్ర చాలా ముఖ్యమైనదని అన్నారు. అనంతరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సెక్టోరియల్ అధికారి గ్యాదర్ల రమాదేవి చేతుల మీదుగా 30 మంది మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమావేశ సమన్వయకర్త ఆర్ జయశ్రీ ,జిల్లా ఆర్థిక కార్యదర్శి పోరిక శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోలం కష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మూడు కసన్‌సింగ్, ములుగు మండల బాధ్యులు హమీద్, దేగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

మహిళలు సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా మహిళలు అభివృద్ధి చెందాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రం లోని సఖి వన్ స్టాప్ సెంటర్, చైల్డ్ లైన్ సెంటర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్,సఖి సెంటర్ సిఏ లావణ్య, కౌన్సిలర్ కల్పన, లీగల్ కౌన్సిలర్ ప్రణయ్ ప్రసాద్, కేస్ వర్కర్ మౌనిక, పారా మెడికల్ స్టాఫ్ రాధ, చైల్డ్ లైన్ కౌన్సిలర్ రజిని, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

జీపీ మహిళా సిబ్బందికి సన్మానం..

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం ములుగు గ్రామపంచాయతీ మహిళా సిబ్బందిని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ ఘనంగా సన్మానించారు.ఈ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ మహిళ సిబ్బందిని గౌరవించుకోవడం చాలా సంతోషంగా ఉందని మహిళలతో కేక్ కట్ చేపించి,వారికి బట్టలు పంపిణీ చేసి,శాలువతో సన్మానించారు.కార్యక్రమంలో ములుగు ఎంపీడీవో రామకష్ణ ,మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి,లక్కీ,మహిళ నాయకురాలు గుంటోజు పావని,పంచాయితీ అధికారి రఘు,పంచాయితీ సిబ్బంది కార్మికులు,మహిళలు, పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో...

మహిళలందరూ మహిళా సాధికారత దిశగా ముందుకు వెళ్ళాలను ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అనూష,డాక్టర్ నీహారిక తెలిపారు.పిఆర్టియు టిఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సంక్షేమ భవన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం పిఆర్టియు టిఎస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు అజ్మీరా ప్రమీల అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ములుగు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అనూష,డాక్టర్ నీహారిక లు హాజరయ్యారు. అనంతరం జిల్లాలోని 50 మందిఉత్తమ మహిళా ఉపాధ్యాయినిలను శాలువా,ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ రాష్ట్ర బాధ్యురాలు ప్రభావతి, అనసూర్య, జిల్లా బాధ్యురాలు అన్నపూర్ణ,జిసిడిఓ రమాదేవి గా,గెజిటెడ్ హెచ్ఎం లు రాధిక,ప్రేమలత,ఆయేషా కౌసర్, ప్రిన్సిపాల్ రేవతి, నర్మదాబాయి, ఝాన్సీ, పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు వేం యాకూబ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం, జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముకుందరెడ్డి, రాజయ్య, శివప్రసాద్, కమలాకర్, తులసీరాం, లయీమ్, అంగోతు రాజు, స్వరూప్ సింగ్, మాతంగి మధు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహాదేవపూర్ మండలంలోని రాపల్లికోట గ్రామపంచాయతీలో శనివారం గ్రామసభ నిర్వహించి మహిళల విశిష్టత, మహిళలకు కల్పించిన చట్టాలపై, మహిళలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రసాద్, మహిళా సంఘం అధ్యక్షురాలు సునీత,గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బట్టి దేవేందర్ ఆధ్వర్యంలో...

జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తమ తమ వృత్తుల్లో ఉన్నతమైన సేవలను అందించినందుకు గాను శనివారం మహిళ మూర్తులకు టి.పి.ఎ ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం సైకాలజిస్ట్ అసోసియేషన్ మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన జిల్లా అధ్యక్షులు బట్టి దేవేందర్ మాట్లాడుతూ మహిళలు మానసిక ఒత్తిడిని జయించి తమ వృత్తుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సన్ షైన్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ డైరెక్టర్, సైకాలజిస్ట్, స్పీచ్ పాథాలజిస్ట్ నవ్య భారతి, ఉమా, గోపి, హర్ష శ్రీదేవి వివిధ రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగులు మేధావులు మహిళలు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులను సన్మానించిన మాజీ జెడ్పిటిసి

మహిళా దినోత్సవం సందర్భంగా మహాదేవపూర్ పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్లకు, వైద్య విధాన పరిషత్ డాక్టర్, నర్సులను మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

బ్రాహ్మణపల్లిలో...

మండలంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ బ్రాహ్మణపల్లిలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నేషనల్ వైరలు బాండ్ డీసిసెస్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, వైద్యాధి కారి డాక్టర్ సుస్మిత,సూపర్ వైజర్స్, హెల్త్ అసిస్టెంట్ రాజా రమణయ్య ఏఎన్ఎంలు ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.



మాజీ ప్రజా ప్రతినిధులకు సన్మానం

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహాదేవపూర్ గ్రామసభలో మండల స్పెషల్ అధికారి డివిజనల్ పంచాయతీ అధికారి వీరభద్రయ్య ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ బి.రాణిబాయి రామారావు, జడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి కల్పన గ్రామపంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

డిటిఎఫ్ ఆధ్వర్యంలో...

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మహదేవ్ పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం కేజీబీవీ పాఠశాలలో నిర్వహించుకోవడం జరిగింది, ఈ సమావేశానికి మండల అధ్యక్షులు మడక మధు అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ మహిళా దినోత్సవం శ్రామిక వర్గాల మహిళలని మహిళలు సమిష్టి చైతన్యంతో మహిళల పరంగా వచ్చిన మార్పులన్నీ ఎన్నో పోరాటాల ద్వారా త్యాగాల ద్వారా వచ్చినవే అని అన్నారు.మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు వివక్షతలు కులపరంగా మతపరంగా వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే సామాజిక సమస్యల పట్ల పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి.తిరుపతిరెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ప్రభాకర్ కేజీబీవీ ఎస్ స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

ఆడపిల్లని పుట్టనిద్దాం..పెరగనిదాం..చదువునిద్దాం

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు

మహిళా దినోత్సవం సందర్భంగా సెమినార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మహిళా రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్టీ ఎస్ఎంహెచ్ గర్ల్స్ హాస్టల్లో సెమినార్ నిర్వహించారు.ఈ సెమినార్‌కు ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా మహిళల పై అనేకమైన దాడులు జరుగుతున్నాయని అన్నారు. దేశంలో మూడవసారి అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం మహిళలకు రక్షణ చట్టాలు పగడ్బందీగా అమలు చేయడంలో విఫలమైందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మతం పేరుతో పేద మధ్యతరగతి వాళ్ల మధ్య విభేదాలు సృష్టిస్తూ దేశం,రాష్ట్రం నాశనం కావడానికి పూనుకున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు అన్ని రంగాల్లో సమానమైన హక్కులు కల్పించాలని అన్నారు.లేనియెడల భవిష్యత్తులో పెద్దఎత్తున ఉద్యమాలు కార్యక్రమాలు పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు నితీష్, ఎస్ఎఫ్ఐ ఎస్సీ హాస్టల్ కమిటీ సభ్యుడు కరుణాకర్, వంశీ పాల్గొన్నారు.



సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి అఖిల

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిలుగా భూపాలపల్లి అదనపు కోర్టు జూనియర్ సివిల్ న్యాయమూర్తి, అదనపు మొదటి తరగతి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ జి. అఖిల, సింగరేణి ఏరియా ఆసుపత్రి ఏసీఎంఓ డాక్టర్ పద్మజ హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అఖిల మాట్లాడుతూ ప్రతి మహిళ ఊరికనే ఇంట్లో కూర్చోకుండా ఏదో ఒకటి సాధించే ప్రయత్నం చేయాలని, ప్రయత్న పూర్వకంగా ఒక అడుగు ముందుకు వేస్తే అదే లక్ష్యం వైపు తీసుకెళ్తుందని అన్నారు. అనంతరం మరో అతిథి డాక్టర్ పద్మజ మాట్లాడుతూ ప్రతి మహిళ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం సునీత రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పాత్ర చాలా ఉన్నదని, ఒకే వ్యక్తి అనేక పాత్రల్లో సేవ చేస్తూ, తన ఓపిక, సహనాన్ని చాటుతున్నదని , అటువంటి స్త్రీ మూర్తుని సభ్య సమాజం తగు రీతిన ఆదరించాలని సూచించారు. తదనంతరం జిఎం రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సింగరేణిలో అండర్‌గ్రౌండ్ గనుల్లో పనిచేయడానికి వచ్చిన స్త్రీలను ప్రశంసించారు. వారికి కావాల్సిన సకల సదుపాయాలను ఏర్పాటు చేస్తామని, స్త్రీలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఏర్పాటు చేస్తే సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో సీఎం ఓఏఐ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, గుర్తింపు సంఘం నాయకులు జి .శ్రీనివాస్, ప్రాతినిధ్య సంఘం నాయకులు శేషా రత్నం, అధికార ప్రతినిధి కావూరి మారుతి, డివై పిఎం క్రాంతి కుమార్, కోఆర్డినేటింగ్ ఆఫీసర్, సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మహిళల పట్ల అసమానతలు రూపుమాపాలి

సిఐ మల్లేష్ యాదవ్

నవతెలంగాణ-చిట్యాల

సమాజంలో మహిళలను గౌరవించినప్పుడే మాతృతత్వానికి మనుగడ సాధ్యపడుతుందని సీఐ మల్లేష్‌యాదవ్ అన్నారు. శనివారం చిట్యాల మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షులు కాట్రేవుల బలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి సీఐ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల వ్యాప్తంగా వివిధ రంగాల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు ఉపాధ్యాయులు డాక్టర్లకు, పోలీసులకు, అంగన్వాడి, ఆశ, గ్రామ పంచాయతీ సిబ్బందిని సుమారు 18మంది మహిళలను శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందజేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిఐ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ చిట్యాల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలను సన్మానించడం గొప్ప విషయం అని ప్రెస్ కమిటీని అభినందించారు. అందుకు ప్రెస్ క్లబ్ చిట్యాల వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మహిళలకు పట్ల గౌరవంతో మెలగాలని సూచించారు. మహిళలను గౌరవించినప్పుడే సమాజంలో అసమానతలు పోయి సమానత్వం ఏర్పడుతుందన్నారు.ప్రభుత్వం మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించి అన్ని రంగాల్లో వారికి ప్రథమ స్థానాన్ని కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, సీనియర్ పాత్రికేయులు చింతల రమేష్ ప్రధాన కార్యదర్శి కాటూరి రమేష్ కోశాధికారి రంగాచారి, మహిళలు, ప్రెస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాల్లో..

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో అంగన్వాడీ కేంద్రాల్లో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మండలంలోని నైన్‌పాక గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు పాముకుంట్ల తిరుపతయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ ఉపాధ్యాయురాలు హసీనా ను శాలువాతో సన్మానించారు. చిట్యాల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో అంగన్వాడి ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద ఆధ్వర్యంలో మహిళలతో కలిసి అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు ఆశా వర్కర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంజీఎం హైస్కూల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయినిలకు మేనేజ్మెంట్ వివిధ రకాల పాటలు, ఆటలు,డ్యాన్స్ సంబంధిత వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ప్రతి ఏటా మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళలు సాధించిన విజయాలను గౌరవించడానికి, సమాజానికి వారు చేసిన సేవలను గుర్తించడానికి, జరుపుకుంటామన్నారు. 'యాక్సిలరేట్ యాక్షన్' అనే ప్రచార థీమ్‌గా ఐక్యరాజ్య సమితి ప్రకటించిన సందర్భంగా మహిళలంతా సమ్మిళిత సమాజాన్ని సష్టించి, ఔచిత్యం ,సాధికారతను సాధించి సమాజ శ్రేయస్సును పురోగతి దిశలో సాగే విధంగా కషి చేయాలని కోరారు. అనంతరం వివిధ రకాల పోటీలలో గెలుపొందిన మహిళా మణులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం మార్చి 9, 2025
www.navatelangana.com

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-వెంకటాపురం



జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్ని కె ఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత 250 మంది మహిళలతో అంబేత్కర్ సెంటర్ నుండి భారీ ర్యాలీ నిర్వహించటం జరిగింది. చైల్డ్ డెవలప్మెంట్ అథారిటీ హరికష్ణ సీత దేవి , శివ గారు, సూర్యనారాయణ , కెఫెడ్ సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు కేజీబీవీ టీచర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా మహిళలను సన్మానించారు. విద్యార్థుల నత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు రొట్టెలు పంపిణీ

వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మడుగురీ ధనలక్ష్మి తవ్వ పద్మ ఎల్లంకి స్వప్న ఎల్లంకి కష్ణవేణి ఎల్లంకి లక్ష్మి నల్ల రూప మడగూరి ధనలక్ష్మి మిట్టపల్లి రేఖ ఇమ్మడి రాధిక ఇమ్మడి కష్ణవేణి, మడూరి సుమతి కలకోట రమాదేవి వేల్పూరి సరిత ఏళ్లంకి లిఖిత తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

'ఎల్ఆర్ఎస్' రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎల్ఆర్ఎస్ ఫీజుపై 25శాతం రాయితీని ప్రభుత్వం ప్రకటించిందని, దాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఆర్ఎస్ పథకం కింద క్రమబద్ధీకరణ కోసం చెల్లించాల్సిన మొత్తం ఫీజు చెల్లించి 25శాతం రాయితీ పొందాలని పేర్కొన్నారు. క్రమబద్ధీకరణ చేసుకున్న అనంతరం మీ ప్లాటు కోసం భవన నిర్మాణం అనుమతులు సులభంగా పొందవచ్చని, బ్యాంకు లోన్‌కు వెళ్లితే ప్రాసెసింగ్ సులభతరంగా ఉంటుందన్నారు. భవన నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు మీరు కట్టాల్సిన 33శాతం జరిమానా చార్జీలు ఎల్ఆర్ఎస్ ఉన్నట్లయితే చెల్లించవలసిన అవసరం ఉండదని తెలిపారు. ఎల్ఆర్ఎస్ కట్టుకుని క్రమబద్ధీకరణ పొందాలని అనుకునే వారు మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అధికారులను సంప్రదించాలని కమిషనర్ సూచించారు.

మహాదేవపూర్‌కు అగ్నిమాపక కేంద్రం మంజూరు

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రానికి నూతనంగా అగ్నిమాపక కేంద్రం మంజూరైనట్టు సహకార బ్యాంకు చైర్మన్ సల్ల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ రాణిబాయ్-రామారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు మంజూరు చేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఈ ప్రాంతంలో ఎండకాలం అగ్నిప్రమాదాలు చోటు చేసుకుని ఆస్తినష్టం భారీగా వాటిల్లిందని,దీంతో అప్పటి శాసనసభ స్పీకర్ శ్రీపాదరావు ప్రతి ఎండాకాలంలో తాత్కాలికంగా మూడు నెలల పాటు మహదేవపూర్ మండల కేంద్రంలో తాత్కాలికంగా అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేసేవారని పేర్కొన్నారు.అందులో భాగంగా స్థానిక మండల పరిషత్తు ఆధ్వర్యంలో తాత్కాలికంగా షెడ్డు కూడా ఏర్పాటు చేశారని, ప్రస్తుతం అగ్నిమాపక కేంద్రం మంజూరు చేయడంతో పాటు ఒకఫైర్ ఆఫీసర్ ఒక లీడింగ్ ఫైర్‌మాన్ పదిమంది ఫైర్‌మాన్‌లో ఒక జూనియర్ అసిస్టెంట్ ఒక స్వీపర్ మొత్తం సిబ్బందిని మంజూరు కూడా చేశారు. దీంతో మహదేవపూర్, మహాముత్తారం, కాటారం, మలహర్, పలిమెల ఐదు మండలాల ప్రజలు అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుతో హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి శ్రీధర్‌బాబుకు ధన్యవాదాలు తెలిపారు.



విద్యార్థులకు చావా సినిమా ఉచిత ప్రదర్శన

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు దాదాపు 170మందిని శనివారం గణపురం లక్ష్మి శ్రీనివాస్ థియేటర్లో చావా (సింహం పిల్ల) మూవీని బీజేపీ మండల అధ్యక్షుడు ఊర నవీన్‌రావు సొంత ఖర్చులతో చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు ఛత్రపతి శంబాజీ మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజంలో ఉంటూ మనదేశ గాలి పీల్చుతు మన దేశానికి ద్రోహం చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉంటూనే శంబాజీ మహారాజ్ లాగా వారిని ఎదుర్కొనాలని విద్యార్థులకు సూచించారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంద మహేష్, దుగ్గిశెట్టి పున్నం చందర్, వడ్డెం రాజశేఖర్, గట్టు సాయి పాల్గొన్నారు

ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

టియూఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్

ముఖ్యమంత్రికి పోస్టు కార్డులతో విన్నపం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టు కార్డులతో విన్నపం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారులను ఆదుకునేందుకు జార్ఖండ్ తరహాలో ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమ కారులను రాష్ట్ర సాదకులుగా గుర్తించి గౌరవించాలని అందుకు ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.మానిఫేస్టోలో పొందుపర్చిన 250 గజాల ఇంటి స్థలం కేటాయించి ఉద్యమ కారులకు పెన్షన్లు, బస్, ట్రైన్ పాసులు ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో టియూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ,బడితెల వెంకటస్వామి,రాష్ట్ర మహిళ నాయకురాలు దుబాసి పార్వతి, చింతల లత, బొమ్మెర రాజేశ్వరి, పోలవేణి రాజేశ్వరి, మల్లికాంబ, జునగరి



పద్మ, సరిగంటి రజీత, లావణ్య కుడిమేత సరస్వతి, జంబోజు పద్మ,టేకులపల్లి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రేగొండ : మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమం సమయంలో ఉద్యమం చేసి జెలుకు వెళ్లిన ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 250 గజాలు భూమి, ఇంటి స్థలం 25000 పెన్షన్ ఇస్తామని చెప్పి సంవత్సరం గడిచినప్పటికీ కూడా ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోవడంలేదని ఉద్యమకర్ల జేఏసీ గౌరవ అధ్యక్షులు ఏడు నుతుల విజేందర్‌డ్డి అన్నారు. శనివారం రేగొండ మండల తెలంగాణ ఉద్యమకారులు లెటర్స్ ద్వారా తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పంపించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ పున్నం రవి, మండలాధ్యక్షులు పత్తి బుచ్చిరెడ్డి, దాసరి తిరుపతిరెడ్డి, పసుల అశోక్, మైస బిక్షపతి, శీలమంతుల కోటి, గోగుల అశోక్‌రెడ్డి, రూపురెడ్డి లింగారెడ్డి, మాడగాని రామచందర్, పెండ్యాల రాజు, ముదురుకోళ్ల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

గరిమిళ్లపల్లి-ఓడేడు మధ్య తాత్కాలిక రోడ్డు పునరుద్ధరణ పనులు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక చొరవ..

కొనసాగుతున్న రాకపోకలు..

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని గరిమిళ్లపల్లి శివారు కలికోటపల్లి-పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ మధ్య ఉన్న మానేరువాగులో ఉన్న తాత్కాలిక మట్టి రోడ్డును కొందరు వ్యక్తులు జెసిబితో గుంతలు తీసి, రాకపోకలకు అంతరాయం కలిగించారు కాగా, అటు పెద్దపల్లి జిల్లా, జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు వారి ప్రయాణాలకు ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దష్టికి వచ్చింది. ఈ విషయంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పోలీసు, పీఆర్ అధికారులతో



మాట్లాడి వారి సహకారంతో తాత్కాలిక మట్టిరోడ్డు పునరుద్ధరణ పనులను శనివారం పూర్తి చేయించారు. దీంతో, రెండు జిల్లాల మధ్య మానేరువాగులో ప్రస్తుతం రాకపోకలు కొనసాగుతున్నాయి. దీంతో, రెండు జిల్లాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ మల్లేష్, టేకుమట్ల ఎస్సై సుధాకర్, ఈఈ వెంకటేశ్వర్లు ఉన్నారు.



మల్లారంలో మహిళ గ్రామసభ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ సందర్భంగా.. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీజ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజుయాదవ్ గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడారు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని.. కోరుకుంటూ తోటి మహిళ ఉద్యోగులందరికీ అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేక అధికారితో పాటు అంగన్‌వాడీ టీచర్లును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు, ఏఎన్ఎం లు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



కెటిపిపిలో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగడ ప్రకాష్ హాజరై కెటిపిపి మహిళా ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి శాలువా బోకేలతో సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కెటిపిపి మహిళా ఉద్యోగులు ఇంజనీర్లు ఓఅండ్ఎం, అర్టీజన్ కార్మికులు తదితరులు 200 మందికిపైగా పాల్గొన్నారు.

నేటి నుంచి కొడవటంచ బ్రహ్మోత్సవాలు

ఏర్పాట్లు చేస్తున్న ఆలయ కమిటీ

నవతెలంగాణ-రేగొండ

కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మో త్సవాలు నేటి నుంచి వైభవంగా జరగ నున్నాయి. బ్రహ్మోత్సవాల కోసం ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆలయ ఆవరణంలో చలవ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం స్వామి వారి అభిషేకం, సూర్య వాహన సేవతో బ్రహ్మో త్సవాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం శేషవాహన సేవపై స్వామివారిని మాడ వీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తారు. సోమవారం ధ్వజరోహణం, అశ్వవాహన సేవ, ఎదురుకోళ్లు కార్యక్రమాన్ని నిర్వ హిస్తారు. సాయంత్రం లక్ష్మీనరసింహస్వామి కల్యా ణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మంగళవారం ఉదయం స్వామి వారిని గజ వాహనంపై ఊరేగిస్తారు. రాత్రి చంద్ర వాహన సేవపై ఊరేగింపు నిర్వ హిస్తారు. బుధవారం ఉదయం సింహ వాహన సేవ, రాత్రి గరుడోత్సవాన్ని నిర్వ హిస్తారు. గురువారం హనుమంత వాహన సేవ, రాత్రి చిన్న రథోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. శుక్రవారం హెూలీ పర్వ దినాన్ని పురస్కరించుకొని బోనములు, పెద్ద రథోత్సవం పై స్వామివారిని ఊరేగిస్తారు. శనివారం స్వామివారి జాతర యధా విధిగా కొనసాగుతుంది. స్వామివారిని అమ్మవార్లను గజవాహన సేవపై ఊరేగింపు చేస్తారు. ఆదివారం ఉదయం చక్రస్నానం, రాత్రి శ్రీపుష్ప యాగం, నాకబలితో లక్ష్మీ నర సింహస్వామి బ్రహ్మోత్సవాలు ముగు స్తాయి. విద్యుత్తులైట్లను ఏర్పాటు చేస్తున్నారు.

నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో నేడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసేందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజర కానున్నట్టు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ శనివారం తెలిపారు. 63మంది మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేయనున్నారని, లబ్దిదారులు హాజరు కావాలని పేర్కొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని 17గ్రామాలకు చెందిన వివిధ రోడ్లకు రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి డి శ్రీధర్‌బాబు ఒక కోటి 5 లక్షల 50 వేలు మంజూరు చేసినట్టు మాజీ ఎంపీపీ రాణిభాయ్ రామారావు, మాజీ జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, సహకార బ్యాంకు చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి ఒక ప్రకటన తెలిపారు. వివిధ రోడ్లకు మంజూరి చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ 123 కాకుండ ఏబిసిడి వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల అధ్యక్షులు తుడుం వెంకటేష్, మామిడి బాస్కర్ల ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో లక్ష డప్పులు వేయ్యి గొంతుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ మాజీ జడ్పీటీసీ వంగాల నారాయణరెడ్డి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 11శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కెర ముకేష్, నాయకులు కోగిల సంపత్ అలుగునూరి మొగిలి బొచ్చు మహేందర్, కొరల సుమారస్వామి శంకర్. పెద్దకుమారస్వామి తిరుపతి మారెపల్లి క్రాంతికుమార్ సుధాకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉమెన్స్ లీడర్‌షిప్ అవార్డు గెలుచుకున్న భాను

నవతెలంగాణ-ధర్మసాగర్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో విజయ డైరీ సారథ్యంలో నిర్వహించిన ఉమెన్స్ లీడర్షిప్ అవార్డ్స్ లో మండలంలోని సాయిపేట గ్రామానికి చెందిన బి. భాను బెస్ట్ అవార్డు గెలుచుకోవడం జరిగిందని శనివారం ఏపీఎం అనిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల సమైక్య ఆధ్వర్యంలో శ్రీనిధి సంక్షేమం నుంచి రూ.3 లక్షలు తీసుకొని చీరల వ్యాపారాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ వ్యాపారంలో ఆమె శ్రీనిధి ద్వారా లబ్ధి పొంది అభివృద్ధిలోకి రావడం ఆమెకు వీరు నిర్వహించినటువంటి పోటీల్లో పాల్గొని బెస్ట్ అవార్డు పొందడం గౌరవించదగ్గ విషయమన్నారు. బెస్ట్ అవార్డు గ్రహీత భాను మాట్లాడుతూ నాకు ఇంతటి అవకాశాన్ని కల్పించిన మహిళ మండలి గ్రూపు సభ్యులకు, మండల సమైక్య యజమాన్యానికి పిడి శ్రీనివాస్, డిపియం ప్రేమ్ కుమార్, ఏపీఎం అనిత, శ్రీనిధి మేనేజర్ శిల్ప, సిసి కవిత, సిసి కుడికాల రమాదేవి, ఎంఎస్ అధ్యక్షురాలు పొట్ల అనిత, గ్రూప్ సభ్యులందరికీ ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి మరెన్నో అవార్డులను తీసుకొచ్చేందుకు మండల సమైక్య కృషి చేస్తుందని ఆమె తెలిపారు.

మహిళల హక్కుల రక్షణ కోసం ఉద్యమించాలి





- **డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి**

నవతెలంగాణ-సుబేదారి

మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, సాంస్కృతికంగా అభివద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గేల తిరుపతి అన్నారు. శనివారం డీవైఎఫ్ఐ, ఐద్వా హన్మకొండ సౌత్ మండలం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సాంబరాజు శ్వేతా అధ్యక్షతన సుబేదారి కాలక్టర్ ఆఫీస్ నుంచి అర్‌ఈసీ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విజ్ఞానకేంద్రంలో సదస్సునిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా దొగ్గేల తిరుపతి హాజరై మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్నిచట్టాలు చేసినా అవి ప్రభుత్వాలకు చుట్టాలుగా కాకుండా మహిళల రక్షణ కోసం ఉపయోగపడాలన్నారు. ప్రతీఏడాది మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహిస్తారు. నేడు మహిళల హక్కులు, సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళలు ఎదుర్కొంటున్న వివక్ష- లింగ సమానత్వంపై చర్చలు, వివిధ రంగాల్లో మహిళలు సాధించిన విజయాలు మొదలైన అనేక అంశాలపై సమాజం దష్టికి తీసుకు రావడానికి ఇది ఒక సందర్భం అన్నారు. అనంతరం ఐద్వా హన్మకొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.రమ మాట్లాడుతూ మహిళలు విద్య ఉపాది లో, ఇప్పటికి వెనకబడి ఉన్నారన్నారు. రక్తహీనతతో, పౌష్టికాహారా లోపంతో బాధపడుతూన్నారని అన్నారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమైందని అన్నారు. మోడీ ప్రభుత్వం మనుధర్మన్నీ తీసుకువచ్చి మహిళలను మళ్ళీ వంటగదికే పరిమితం చేయాలని చేస్తుందన్నారు.

మహిళలు ఒక సవిత్రిబాయ్ పూలే ఆశయాలు, చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి తో పోరాటాలు చేస్తేనే మహిళలు హక్కులు సాదించుకోగలరని అన్నారు. అలాగే డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ మాట్లాడుతూ రాజ్యాంగం లోచట్టం ముందు అందరూ సామానులే కానీ మహిళలు విద్య, ఉపాధి, రాజకీయంగా, సామాజికంగా ఎక్కడ సమానంగా లేరన్నారు. మార్చి 8 ని మహిళలు వారి హక్కులను సాధించుకుంటూపండుగచేసుకోవాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలందరిని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తార, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఒరుగంటి సాంబయ్య, టిజిఎస్ జిల్లా అధ్యక్షులు పల్లకొండ శ్రీకాంత్, రమేష్, ఉమారణి, యువన్, రాణి, తదితరులు పాల్గొన్నారు.

సిరులు కురిపిస్తున్న పొగాకు పంటసాగు







నవతెలంగాణ-ఎల్కతుర్తి

అసలే, ఖరీఫ్ లో వేసిన వరి మొక్కజొన్న పత్తి పంట సరిగా దిగుబడి రాక నిరాశలో కూరుకుపోయిన రైతన్నకు, వేసంగి పొగాకు పంట సిరులు కురిపిస్తుంది. హనుమకొండ జిల్లా ఘన్పూర్ మండలంలో, కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో ఎక్కువగా పొగాకు పండిస్తారు. దాన్ని చూసిన ఎల్కతుర్తి మండలములోని చింతలపల్లి గ్రామ రైతులు సుమారు 50 మంది వరకు 150 ఎకరాల్లో, ఈ సంవత్సరం పత్తి పంట తీసివేసి అందులోనే, వర్జినియా పొగాకు పంట వేశారు. ఎక్కువ పెట్టుబడి లేకుండా, ఎలాంటి చీడపీడలు సోకకుండా దిగుబడి బాగానే వస్తుందని చెబుతున్నారు. పొగాకు మొక్కలను ఘన్పూర్, సైదాపూర్ నుండి తీసుకువచ్చి పంట నాటిన నాటి నుండి 90 రోజుల్లో ఆకు తీయడం స్టార్ట్ అయి నెల రోజులపాటు పొగాకు పంట దిగుబడి వస్తుందని చెబుతున్నారు. ఉపాధి పని సరిగా లేనప్పటికీ, 50 మంది రైతులు సుమారు 500 మంది మహిళ లకు రోజువారి కూలి కల్పిస్తున్నారు. పొగాకు దోరణాలు కట్టితే రోజుకు 300 నుండి 500 రూపాయల వరకు కూలీ వస్తున్నాయంటున్నారు. అన్ని కలుపుకొని ఒక ఎకరాకు 50 వేల రూపాయల పెట్టుబడి పెడితే, లక్ష యాభై వేల నుండి రెండు లక్షల వరకు లాభం వస్తుందని చెబుతున్నారు. ఏదేమైనా పత్తి పంట వరి మొక్కజొన్న వేసి నష్టపోయిన రైతన్నలకు, పొగాకు పంట లాభసాటిగా మారింది. కుడితాడి చిరంజీవి రైతు చింతలపల్లి.. నేను గత సంవత్సరం రెండెకరాల పొగాకు పంట వేయగా, సుమారు ఎకరాకు రెండు లక్షల రూపాయల చొప్పున 4 లక్షల రూపాయల లాభం వచ్చింది. అందులో పెట్టుబడి లక్ష రూపాయలు పోను. మూడు లక్షల రూపాయలు మిగిలాయి. ఇప్పుడు మూడెకరాల పొగాకు పంట వేశాను.నేను మా భార్య అనిత, మా నాన్న రాజేందర్, అమ్మ లక్ష్మీబాయి, నలుగురు కాకుండా, రోజుకు పదిమంది కూలీలను పెట్టుకొని పొగాకు తీసుకువచ్చి కూలీలతో దోర్నాల కట్టించి, నెలరోజుల అహర్నిశలు కష్టపడి ఎండబెట్టి కట్టలు కట్టి మార్కెట్ తీసుకువెళ్తే క్వింటాకు 15 వేల రూపాయల వరకు ధర పలుకుతుందన్నారు.

అదేవిధంగా గతంలో కొన్నారు. ఇప్పుడు రైతన్నలు ఎక్కువ మంది పొగాకు పెట్టిన సందర్భంగా 10 నుండి 12 వేల రూపాయల మాత్రమే ధర పలుకుతుందన్నారు. పొగాకు ఆకు మంచిగా ఉండి లెక్క ప్రకారం ఉంటే ఇప్పుడు కూడా క్వింటాకు 15 వేల వరకు ధర పెడుతున్నారన్నారు. అయినప్పటికీ పొగాకు పంట రైతన్నకు లాభసాటి పంటగా మారిందన్నారు. ఇతర పంటలు లాగా ఇలాంటి చీడపీడలు ఉండవు నష్టం ఉండదని చెబుతున్నారు.

అరుదైన కార్యక్రమానికి అందరూ కలిసి రావాలి : బొడ్డు దయాకర్

నవతెలంగాణ-ధర్మసాగర్

పద్మశ్రీ అవార్డు గ్రహీత మరో అభినవ అంబేద్కర్ మందకష్ణ మాదిగకు ఈనెల 18న అరుదైన సన్మాన కార్యక్రమానికి అందరూ కలసి రావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిటిక్స్ బ్యూరో బొడ్డు దయాకర్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాలులో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ బొడ్డు దయాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు, మారపాక రవి ఎక్స్ జెడ్పిటిసి, స్టాండింగ్ కమిటీ చైర్మన్ జనగాం, గుర్రం యాదగిరి ఎక్స్ ఎంపీపీ, చాడ కుమార్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,రాజారపు యాదగిరి ఎక్స్ ఎం పి పి, గాదెపాక అయోధ్య ఎక్స్ ఎంపీపీ, కనకం రమేష్ టిపిసిసి రియల్ స్టేట్ కన్వీనర్, గార్లు పాల్గొని మాట్లాడుతూ ఘనపూర్ నియోజకవర్గంలో ఉండు మాదిగ ప్రజాప్రతినిధులు, మాదిగ పత్రిక విలేకరులు,మాదిగ నాయకులు,కష్ణ మాదిగ అభిమానులు ప్రతి ఒక్కరు సన్మాన కార్యక్రమానికి హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యకమంలో పాల్గొన్నవారు బొడ్డు ప్రభుదాస్, గంగారపు



శ్రీనివాస్,భైరపాక ప్రభాకర్, మాచర్ల రవి, పుట్ట నవీన్,మంద ఆరోగ్యం, గుర్రం శీను, కమలేష్, గాజుల సది, భైరపాక బాలస్వామి,బొడ్డు రమణాకర్,బొడ్డు ప్రభుదేవ్, బొడ్డు విప్లవ్ కుమార్, బొడ్డు వంశీ,కొట్టే శంకర్, యువత తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని శ్రీచైతన్య పాఠశాలలు మూసివేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకుని వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తూ యుఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన, ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా పేద విద్యార్థుల దగ్గర నుండి విచ్చలవిడిగా ఫీజులు దోపిడి చేస్తున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అదేవిధంగా కార్పొరేట్ శ్రీచైతన్య పాఠశాలకు నక్కలగుట్ట పరిధిలో సెంచరీ స్కూల్ పేరుతో అనుమతి ఉంటే శ్రీచైతన్యగా మార్చుకొని విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ విద్యా



ర్థుల జీవితాలతో చెలగాటమా డుతున్నారని మండిపడ్డారు మార్చి నెలలో జరిగే పద వ తరగతి బోర్డు పరీక్షలను శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్థులకు ఏస్కూలు పేరుతో పరీక్షలు నిర్వహిస్తు న్నారో తల్లిదండ్రులు, విద్యార్థులకు తెలపాలన్నారు. ఇదే విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులు ఫిర్యాదు చేసిన కేవలం జిల్లా విద్యాధికారి షోకాజు నో టీసులు జారీచేసి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. ఒకపక్క అనుమతి లేదని తెలిసినప్పటికీ మరొకపక్క శ్రీచైతన్య కార్పొరేట్ యాజమాన్యం వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థుల దగ్గర నుండి విచ్చలవిడిగా ఫీజులదోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్య క్తం చేశారు అదేవిధంగా జిల్లాలో ఉన్న పలు కార్పొ రేట్ స్కూల్ లపై ప్రభుత్వం ప్రత్యేక కమిటీలను ఏర్పా టు చేసి విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలి పారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ రాకేష్, అరుణ్ మూర్తి, రోహిత్ ప్రవీణ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించాలి

















నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు. శనివారం రోజున అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా నయీమ్ నగర్ లోని సిటీ మహిళా డిగ్రీ కళాశాలలో సెమినార్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మహిళా ఉపాధ్యాయులకు శాలువలతో సన్మానం చేసి బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు మహిళలు ఇప్పటికీ భయంతోనే బయట తిరగావలసి వస్తుంది అన్నారు ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలం అయినారన్నారు ప్రభుత్వాలు అధికార యంత్రం మహిళలకు సరైన రక్షణ కల్పించలేక పోవడంతో ఇప్పటికీ దేశ వ్యాప్తంగా దాడులు జరుగుతూనే ఉన్నాయి అన్నారు మహిళలు రాత్రి అయితే బయటికి రావాలంటే భయపడే పరిస్థితి ఈ భారత దేశంలో ఉంది అన్నారు మహిళలు వారి యొక్క ధైర్య సాహసాలతో ముందుకు సాగాలి అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులు మహిళలకు ప్రత్యేకమైన చట్టాలు తీసుకువచ్చి పకడ్బందీగా. అమలు చేసి వారికి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలన్నారు ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళలోకానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ మహిళా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ నరేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు అజయ్ రాకేష్, గణేష్, ప్రవళిక అనూష మానస సౌందర్య మమత నికిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ....

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ వేడుకల్లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు పరిపాలన విభాగం మహిళా అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. మహిళా పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

అన్నిరంగాల్లో మహిళల ముందడుగు...

కమలాపూర్ : మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు అని ఎంపీడీవో గుండె బాబు అన్నారు. శనివారం మండలంలోని శంభుని పల్లి గ్రామపంచాయతీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివద్ధి సాధించి, స్వయం ప్రతిపత్తి కలిగి ఉండే విధంగా చూసుకోవాలని ,విద్యా, వైద్యము ,ఉద్యోగం ఇలా పలు రంగాలలో మహిళలు పురుషులకంటే ఉన్నత స్థాయిలో రాణిస్తూ ఉన్నారని అన్నారు. ప్రభుత్వము కూడా మహిళా సంఘాలను బలోపేతం చేసి మహిళల అభివద్ధికి పాటుపడుతుందని మహిళలందరినీ కోటీశ్వరులుగా చేయుటకు ప్రభుత్వము అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులతో, మహిళా ఉద్యోగుల సమక్షంలో కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్సల్టెంట్ రాజేంద్ర, పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి, మహిళా ఉద్యోగులు, గ్రామైక్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

నక్కలగుట్ట : 58వ డివిజన్‌లో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రోజున మాజీ చీఫ్ విప్, టిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ శాలువాతో సన్మానించి, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమహిళా సాధికారతకు సమిష్టిగా కషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఇమ్మడి లోహితా రాజు, నాయకులు పులి రజినీకాంత్, కొండపాక రఘు, స్నేహిత్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో...

దామెర : మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఒగ్లాపూర్ గ్రామపంచాయతీలో మహిళా దినోత్సవంసందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి ఇంజపెల్లి నరేష్ ఆధ్వర్యంలో గ్రామంలో మహిళా సభను నిర్వహించి మహిళా ఉద్యోగులను శాలువాతో సన్మానించారు. వివో ప్రెసిడెంట్ సుల్తానా, వివో ఏ సుజాత, అంగన్వాడీ టీచర్ లక్ష్మీబాయి, ఆశా వర్కర్ రజిత, గ్రామపంచాయతీ మహిళా ఉద్యోగిని సబితా లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నల్ల శంకర్, కారోబార్ శ్రీను, పంచాయతీ సిబ్బంది రమేష్, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భీమదేవరపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి ముల్కనూర్ మహిళా సహకార డైరీలో అత్యధికంగా పాలు సరఫరా చేసిన మహిళలను అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ ఆధ్వర్యంలో ఘ నంగా సన్మానించారు బహుమతులు అందజేశారు వంగర ఉన్నత శ్రేణి పిహెచ్‌సీలో డిఎంహెచ్ఓ అప్పయ్య ఆధ్వర్యంలో 20 మంది గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించి సన్మానించారు ముల్కనూర్ భీమదేవరపల్లి గ్రామ పంచాయతీల ఎదుట అంగన్వాడి ఆశ, సిఏ, పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో డైరీ జీఎం భాస్కర్ రెడ్డి వంగర వైద్యాధికారులు రవీందర్ రాజశేఖర్ రెహమాన్ రుబేనా ఏపీడి శ్రీనివాసరావు ఎంపీడీవో వీరేశం మాజీ ఎంపీపీ సరోజన పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

శాయంపేట : గ్రామ పంచాయతీలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని శరవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంగన్ వాడి టీచర్లు ఆ వర్ల మల్టీపర్పస్ సిబ్బంది మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నాడు. ఈ సందర్భంగ అంగన్ వాడి టీచర్ రత్నమాల గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ సిట్బంచి విమలతో కేక్ కట్ చేయించాను. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

వరంగల్ నిట్‌లో ....



ఎన్జీవోస్ కాలనీ : నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) వరంగల్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని "రియల్-టైమ్ ఎంబెడెడ్ కంప్యూటర్ సిస్టమ్స్" పై ప్రఖ్యాత ప్రసంగాన్ని డి ఆర్ డి ఓ శాస్త్రవేత్త జి అండ్ టెక్నాలజీ డైరెక్టర్, డైరెక్టర్ ఆఫ్ ఎంబేడెడ్ కంప్యూటర్ సిస్టం రీసెర్చ్ సెంటర్ ఇమారత్ టి.వెంకటమణి అందించారు. ఈ కార్యక్రమం ఇన్చార్జ్ డైరెక్టర్ అండ్ డీన్ ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాసరావు, ప్రారంభోపన్యాసంతో ప్రారంభమైంది. ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను మహిళల విజ్ఞానశాస్త్ర, సాంకేతిక రంగాల్లో పాత్రను వివరించారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ శివశర్మ మాట్లాడుతూ మహిళల సమాజం, విద్యా, పరిశోధనా రంగాల్లో వారి విశేషమైన కషిని ప్రస్తావించారు. సిఎస్సి విభాగం అండ్ మహిళా సెల్ పర్సన్ అసోసియేట్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ ప్రియాంక చావ్లా, స్వాగతోపన్యాసం ఇచ్చి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రొఫెసర్ వారం శ్రీదేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్, మెటలర్జికల్, మెటీరియల్స్ ఇంజనీరింగ్ విభాగం, మహిళా సెల్ సభ్యురాలు, ముఖ్య అతిథిని పరిచయం చేశారు. తన ప్రసంగంలో టి.వెంకటమణిఅగ్ని, అస్త్ర, ఆకాష్, బ్రహ్మోస్, వంటి ప్రముఖ క్షిపణి ప్రోగ్రాముల అభివద్ధిలో తన అనుభవాలను పంచుకున్నారు. ఆన్-బోర్డ్ కంప్యూటర్, మిస్సైల్ లాంచ్ ప్రాసెసర్ (ఎమ్మెపి), మిస్సైల్ ఇంటర్‌ఫేస్ యూనిట్, రిలే యూనిట్ వంటి ముఖ్యమైన భాగాల రూపకల్పన, ఉత్పత్తి ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం మహిళా సెల్ సభ్యురాలు అసోసియేట్ ప్రొఫెసర్ శర్మిలీ దాస్, ధన్యవాద ప్రసంగాన్ని అందించినారు, ముఖ్య అతిథికి పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కతజ్ఞతలు తెలిపారు.

మహిళా కానిస్టేబుల్‌కు సన్మానం

దామెర : దామెర పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ అమూల్యను పరకాల ఏసిపి సతీష్ బాబు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందుకు రావాలని అన్నింటిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ సిఐ శ్రీ రంజిత్ రావు, పరకాల సిఐ క్రాంతి కుమార్, దామెర ఎస్సై కొంక అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) కార్యాలయంలో

ఎల్కతుర్తి : మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని సుందరయ్య కాలనీలో, సిపిఎం కార్యాలయంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాల స్వరూప, జిల్లా కమిటీ సభ్యురాలు లోకిని స్వరూప లను శాలువాద ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్
ఆదివారం | మార్చి 09, 2025 www.navatelangana.com

ఎమ్మెల్సీ కవితకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-కాశిబుగ్గ



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు, రైతు సమన్వయ సమితి వరంగల్ జిల్లా మాజీ కో-ఆర్డినేటర్ ఎల్లావుల లలిత యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరి రాజశేఖర్‌లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి ఏర్పాటు ద్వారా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కవితక్క విశ్వ వ్యాప్తం చేస్తూ మహిళలకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో ఎడవెల్లి విజయ కుమార్, కామరున్నిసా బేగం ఎరుకల సంఘం నాయకులు వానపాటి రమేష్, ఓని సదానందం బీఆర్ఎస్ నాయకులు పత్తి సుభాష్, పులిచేరు సురేష్, మల్లారి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

- పీసీసీ సభ్యులు రంజిత్‌రెడ్డి

నవతెలంగాణ-నెక్కొండ



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారత, మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని పీసీసీ సభ్యులు, నవత ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నవత ఆటో యూనియన్ అధ్యక్షులు మోడెం సురేష్, యూనియన్ సభ్యులతో కలిసి గ్రామపంచాయతీ మహిళా సిబ్బందిని రంజిత్‌రెడ్డి శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలంగా నిలిచే మహిళా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో రామాలయకమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, మైపాల్‌రెడ్డి, సీనియర్ డ్రైవర్ శ్రీరంగం శ్రీనివాస్, వడ్లకొండ శ్రీనివాస్, కొమ్మాలు, మహేష్, రవి, రాజు, రామచంద్రు, జితేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నవతెలంగాణ-నెక్కొండ



అంతార్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెక్కొండలోని మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ రత్నమాల, మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాలోతు ప్రతాప్‌సింగ్, కర్ర యాకుబ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంఈవో రత్నమాల, మహిళా ఉపాధ్యాయులు సుకన్య, మహేమాలిని, రేణుక, శ్రీదేవి తదితరులను శాలువాలు, బహుమతులతో సత్కరించారు. ఈకార్యకమంలో మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు శ్రీదేవి, కార్యదర్శి అనిత, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాపోలు యాకయ్య, యుగేందర్, రవీంధ్రనాథ్, యం.అయిలయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 708 కేసుల పరిష్కారం

నవతెలంగాణ -నర్సంపేట

లోక్ అదాలత్‌లో 708 కేసుల పరిష్కారమయ్యాయి. శనివారం కోర్టు ఆవరణంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో సబ్ కోర్టు జడ్జి ప్రదీప్, జూనియర్ సివిల్ జడ్జి డీవీవీ చంద్రప్రసన్న, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో కేసులను పరిష్కరించారు. కక్షిదారులు ఐపీసీ సీసీ 58 కేసుల్లో రాజీపడగా, అడ్మిషన్‌లు 10 కేసులు, రూ.34 వేలు జరిమానా చెల్లించారు. 13 ఎక్సైజ్ కేసుల్లో 65వేలు జరిమానా చెల్లించారు. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు పరిధిలో 621 ఫిట్ కేసుల్లో రూ.6 లక్షల 80వేల 150 జరిమానా చెల్లించారు. బ్యాంకు పీఎల్సీ కేసుల్లో రూ.10లక్షల 81వేల 172 చెల్లించగా పరిష్కరించినట్లు తెలిపారు. ఈలోక్ అదాలత్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టపాక రవి, తదితర పోలీసు పోలీస్ అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

డాల్ఫిన్ బార్ అండ్ రెస్టారెంట్ సీజ్

నవతెలంగాణ-వరంగల్

రెండేండ్ల నుండి ఇంటి పన్నును డాల్ఫిన్ బార్‌అండ్ రెస్టారెంట్ యాజమాన్యం చెల్లించక పోవడంతో శనివారం బల్దియా అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ హన్మకొండ సుబేదారి ప్రాంతం లోగల డాల్ఫిన్ బార్ అండ్ రెస్టారెంట్ యాజమాన్యం గత రెండు సంవత్సరాలుగా బల్దియా కు చెల్లించాల్సిన ఆస్తి పన్ను రూ. 2 లక్షల 56 వేలు బకాయి ఉందని పన్నును చెల్లించాలని కోరుతూ పలుమార్లు నోటీసులు జారీ చేశామని, స్పందించ లేదని, అనంతరం రెడ్ నోటీసు కూడా అందజేయడం జరిగిందని, అయినను స్పందించకపోవడం వల్ల కమిషనర్ ఆదేశం మేరకు సీజ్ చేయడం జరిగిందని డిప్యూటీ కమిషనర్ తెలిపారు.ఈకార్యక్రమంలో ఆర్వో యూసఫోద్దీన్, ఆర్ఐ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక విద్యా విధానంతో అనేక లాభాలు

- ఓపెన్ స్కూల్ రాష్ట్ర పరిశీలకురాలు అనురాధ

నవతెలంగాణ-కాశిబుగ్గ

సార్వత్రిక విద్యా విధానంతో విద్యా అర్హతలు పొందిన వారు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు రంగాలలో రాణిస్తున్నారని ఓపెన్ స్కూల్ రాష్ట్ర పరిశీలకురాలు తిప్పని అనురాధ అన్నారు. శనివారం కాశిబుగ్గలోని నరేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ సెంటర్‌లో ఎస్సెస్సీ, ఇంటర్ తరగతులను అనురాధ పరిశీలించి, విద్యార్థులకు మోడల్ పేపర్లు పంపిణీ చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యా సంవత్సరంలో మూడు అసైన్‌మెంట్లు రాయడం కనీసం 40 శాతం హాజరు తప్పనిసరి అని ఆమె తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఓపెన్ విద్యా విధానాన్ని ప్రోత్సహిస్తూ ఉచిత పాఠ్యపుస్తకాలు స్టడీ మెటీరియల్ అందిస్తుందన్నారు. ఈకార్యకమంలో స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ అజయ్‌బాబు ఇన్‌ఛార్జ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్ దేవుని షౌకత్ , షౌకత్ అలీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-వరంగల్



హన్మకొండ సమ్మయ నగర్ లోని ప్రభుత్వ ప్రాథమి క ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ నాయకులు మట్టెడ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ సిబ్బందిని సన్మానించారు. ఈకార్యక్రమానికి ఆదరణ ట్రస్ట్ చైర్మన్ కనకం కిరణ్, ప్రజా వాగ్గేయ కళాకారులు మైస ఎర్రన్న, మెడికల్ ఆఫీసర్ మహమ్మద్ హైదర్, స్టాఫ్ నర్స్ సుష్మా, ఫార్మసిస్ట్ అనూష, హాస్పటల్ సిబ్బంది డెంగ్ నాగేష్, సరళ, సుమ, సుజాత, సిరివాటి సారంగపాణి, అనుమగంటి రాజు, రావుల రంజిత్ బద్దుల శ్రవణ్ బందుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ పీఎస్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-వరంగల్

మహిళా దినోత్సవం సందర్భంగా మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళ అధికారులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వరంగల్ ఏసీపీ నందిరాం, ఇన్స్‌పెక్టర్ టి.గోపి, సబ్ ఇన్స్‌పెక్టర్ ఎస్.విఠల్, నవీన్‌కుమార్, సాంబయ్య, టి.లచ్చయ్య సిబ్బంది పాల్గొన్నారు. నందిరాంనాయక్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అదేవిధంగా పోలీస్ శాఖలో కూడా ప్రముఖ పాత్ర పోషిస్తూ డిపార్టుమెంట్‌కు మంచి పేరు తీసుకు వస్తున్నారన్నారు. మహిళా పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.



నివేదికలో ఉన్న లోపాలను సవరించాలి

- ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు మంద కుమార్

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ నివేదికలోని లోపాలను సవరించి న్యాయం చేయాలని ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు మంద కుమార్ మాదిగ విజ్ఞప్తి చేశారు. మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు శనివారం కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్ లో ఎమ్మార్పీఎస్ వరంగల్ మండల ఇన్‌ఛార్జ్ ఈసంపల్లి రాజు అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డప్పు ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ గ్రూప్స్, ఇతర ఉద్యోగ ఫలితాలను ఎస్సీ వర్గీకరణ తరువాతనే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో 15లక్షల జనాభా ఉన్న మాలలకు 5శాతం కేటాయిస్తే 32లక్షల పైగా జనాభా ఉన్న మాదిగలకు 11 శాతతం కేటాయించవలసిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ మూడు గ్రూపులుగా కాకుండా కిందిస్థాయి కులాలకు సామాజిక న్యాయం జరిగేలా నాలుగు గ్రూపులుగా వర్గీకరణ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు బిర్రు కుమార్, శాతాళ్ళ రమేష్, కట్ల రాజశేఖర్ పల్లె ఉదయ్, కల్‌నాయక్, గంగారపు మల్లన్న, కొల్లంపల్లి రవి, సింగారం గణేష్, మాముసూరు అనిల్, ఇసంపల్లి వేణు, ధార దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

దేవాదుల కాలువకు సాగునీరందించాలి

- ఎమ్మెల్యేకు రైతుల వినతి
- కాలువను పరిశీలించిన అధికారం బృందం

నవతెలంగాణ-వర్ధన్నపేట



దేవాదుల డి -9 కాల్వ ద్వారా గర్మిళ్లపల్లి, ఉడుతగూడెం, కక్కిరాలపల్లి, ఇల్లంద, కడారి గూడెం, పలు గ్రామాలకు దేవాదుల కాలువలు ఉన్నప్పటికీ సాగునీరు అందక రైతుల పొలాలు ఎండిపోయి బోర్లు వేసినా పడని పరిస్థితిలో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ఇల్లంద గ్రామ రైతులు వినతి పత్రం సమర్పించారు. ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్నప్పటికీ సంవత్సరాలు గడిచిన దేవాదులకు నీరు అందగా రైతుల పంట పొలాలు ఎండుతుంటాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దేవాదుల ఈఈ కి ఫోన్ ద్వారా ఫోన్‌లో మాట్లాడి కాలువ నుంచి రైతులకు తక్షణమే నీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ రైతులు కలిసి దేవాదుల నీరు రాకపోవడానికి కారణం తెలుసుకోవడానికి, కాలు వెంట తిరిగి వారు పరిశీలించారు. అధికారులు సైతం చూడడంతో కాలువలు కూడుకుపోయాయని మరమ్మతులు చేయాలని వారు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబ్బిడి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్నగౌడ్, బండవుతాపురం గ్రామ సర్పంచ్ రజిత సాయికుమార్, ఇల్లంద గ్రామ రైతులు భేటీ రమేష్, మునుకుంట్ల ఆనందం వెంకట మల్లు, సురేందర్, దేవేందర్, ఆబర్ల శ్రీను, సాంబరాజు, రాజు, కక్కిరాలపల్లి గ్రామ రైతులతోపాటు పలు గ్రామాలకు చెందిన రైతాంగం పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి

- నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్





మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి సాధ్యమవుతుందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. వరంగల్ నగరంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం జిల్లా సంక్షేమ అధికారి రాజమణి అధ్యక్షతన నిర్వ హించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, అధికారులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మేయర్ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధా రాణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా పురోభి వృద్ధి చెందడమే కాకుండా పిల్లలను కిశోర బాలిక లను కూడా ముందుకెళ్లేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో లక్ష మంది మహిళలతో పెద్ద ఎత్తున మహిళా దినోత్సవం నిర్వహించి, మహిళలకు కానుకగా కొన్ని పథకాలు స్వీకారం చుట్టారన్నారు. ఈసందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలఅందించిన మహి ళలను శాలువాలతో సత్కరించి ప్రశంస పత్రాలను అందించారు. అంతకుముందు మేయర్, జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు అధికారులు కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకమంలో సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ వసుధ, సీడీపీవోలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. అనంతరం మహిళ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై మేయర్, కలెక్టర్, అదనపు కలెక్టర్లు అధికారులు తదితరులు సంతకాలు చేశారు.

స్త్రీలు గౌరవించబడిన చోట సమాజం అభివృద్ధి పథంలో పయనిస్తుంది

స్త్రీలు గౌరవించబడిన చోట సమాజం అభివృద్ధి పథంలో పయనిస్తుందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నగర మేయర్, కమిషనర్‌లు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా డిప్యూటి కమిషనర్ ప్రసన్న రాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, మహిళలు అడుగు పెట్టని రంగం లేదని, అన్ని రంగాల్లో మహిళలు వారి సేవలు అందిస్తున్నారన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ బల్దియా పరిధిలో మంత్రులు, ఎంపీ కలెక్టర్లు, జడ్జిలు కమిషనర్‌గా తాను నగర అభివృద్ధి లో పిల్లర్‌లుగా మహిళలు కీలక భాగ స్వామ్యం వహిస్తున్నారని నగర శుభ్రతలో మహిళ పారిశుద్ధ్య సిబ్బంది సేవలు మరువలేనివని అందుకోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పారిశుద్య సిబ్బందిని, ఎస్‌హెచ్‌జీ మహిళా సభ్యులను హార్టికల్చర్ విభాగం లో సేవలు అందిస్తున్న మహిళల ను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శాలువాలతో సత్కరించడం జరిగిందని కమిషనర్ అన్నారు.ఈకార్యక్రమంలో మహిళా కార్పొరేటర్లు శోభా రాణి, రాధికారెడ్డి, జక్కుల రజిత, అరుణ విక్టర్, శిరీష, అరుణకుమారి, ఆడెపు స్వప్న, దివ్యవాణి, ఉమా, లోహిత, పల్లం పద్మ, ముష్కమళ్ళ అరుణ, దేవరకొండ విజయలక్ష్మి, తుర్పాటి సులోచన తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు.


నవతెలంగాణ-నల్లబెల్లి



మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతగింది కుమారస్వామి నల్లబెల్లి గ్రామంలోని మహిళలను చైతన్యం పరిచే విధంగా మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, ఉదయం నుండి పడుకునే వరకు ప్రతిరోజు 15 గంటలకు పైగా మహిళలే ఎక్కువగా పనిచేస్తున్నారన్నారు. మహిళా కష్టజీవులు లేకపోతే ఎవరి నోటిలోకి మెతుకువెళ్లదన్నారు. కష్టజీవి నుండి ఉన్నత స్థాయి వరకు ఉన్న మహిళలకు శతకోటి వందనాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి తోట చంద్రకళ మాట్లాడుతూ పురుషులకు సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలని పాటలు పాడుతూ ఉత్తేజపరిచారు. అనంతరం వచ్చిన మహిళలను శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు చీకటి ప్రకాష్, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు పాల కవిత, వీవో సంఘం నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు సన్మానం

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామంలోని జన జాగృతి వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఢిల్లీలో జరిగిన జాతీయ మహిళా సమాఖ్య సమావేశానికి ఇల్లంద గ్రామం నుండి హాజరైన ఎడ్ల అరుణని, మహిళా సంఘాలలో చురుగ్గా సేవలందిస్తున్న కోదాటి రేణుక ఐకేపీ సీసీ, చీపురు దేవేంద్ర సీసీ, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అనే పనులు నిర్వహిస్తున్న సమ్మెట రేణుక, ఆరోగ్య కార్యకర్తలైన ఏఎన్‌ఎం, ఆశా వర్కర్‌లు, పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల లోని ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి, విద్యార్థులకు పెన్నులను బహుకరించారు గ్రామంలోని పలువురిని సన్మానించడంతో వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జన జాగృతి వేదిక కన్వీనర్ మోడెం కుమారస్వామి, బాధ్యులు నకెరకంటి వసంత, రాయపురపు కుమారస్వామి, నాంపల్లి యాకయ్య, జోగుల ఎల్లస్వామి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దామెర విజయ్‌కి భారత్ విభూషణ్ అవార్డు ప్రధానం..

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎస్సార్‌నగర్ ప్రాంతానికి చెందిన ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర విజయ్ కుమార్ (కృష్ణ) భారత్ విభూషణ్ - 2025 అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దామెర విజయ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేడు (ఆదివారం) హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమంలో భారత్ విభూషణ్ అవార్డును అందుకోనున్నట్లు తెలిపారు. తనను ఈపురస్కారానికి ఎంపిక చేసిన విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్, నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ వీఆర్ శ్రీనివాసరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మహబూబాబాద్

చైతన్యయూతమైన పోరాటాలతో మహిళా హక్కులకు రక్షణ

నవతెలంగాణ-మహబూబాబాద్



సమాజంలో మహిళలపై జరుగుతున్న హింస వేధింపులకు వ్యతిరేకంగా మహిళలు చైతన్య వంతమైన, ఐక్య పోరాటాలతో హక్కుల రక్షణ జరుగుతుందని ప్రగతిశీల మహిళా సం ఘం (పీవోడబ్ల్యూ)రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం మహబూబాబాద్ జిల్లా నిర్మాణ జనరల్ బాడీ శనివారం జిల్లా కేంద్రంలోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అరుణ మాట్లాడుతూ సమాజంలో, ఇంట్లో ఒకేసారి రెండు రకాల పోరాటాలు చేయాల్సిన పరిస్థితి నేటి మహిళలు ఎదుర్కొంటున్నారన్నారు. నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం తోనే మహిళా సమస్యలన్ని పరిష్కారం అవుతాయని, అందుకు మహిళలు వర్గ పోరాటాలలో తమ వంతు పాత్రను పోషించాలని అరుణ పిలుపునిచ్చారు.

నూతన కార్యవర్గంఎన్నిక

అనంతరం 13 మందితో ప్రగతిశీల మహిళా సంఘం(పీవోడబ్ల్యూ) మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలుగా కల్తీ ఎర్రక్క, ఉపాధ్యక్షురాలుగా తుపాకుల పద్మ, ప్రధాన కార్యదర్శిగా ముయ్యబోయిన భద్రక్క, సహాయ కార్యదర్శిగా వేముల వెంకటమ్మ, కోశాధికారిగా పూనం రామక్క, కార్యవర్గ సభ్యులుగా, పల్ల సోమక్క, గుంట అరుణ, గుగులోతు కాంతమ్మ, ఏర్పుల సుగుణ, బంగ్లా నీలమ్మ మిరియాల సుహిత తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కూలీలతో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం:

మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామపంచాయతీలో కేవీఎస్ ఫౌండేషన్ చైర్మన్ అజ్మీర కోటేశ్వరరావు నాయక్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మహిళా కూలీలతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మహిళా కూలీలతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ బీఆర్ఎస్ వార్డ్ మెంబర్ ఇస్లావత్ వీరన్ననాయక్, అజ్మీరా కల్పనా సునీల్ నాయక్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అన్యాయాలపైన తిరుగుబాటు చేయాలి

నవతెలంగాణ-బయ్యారం:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యకమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నాదెండ్ల పద్మ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళల పై జరుగుతున్న అన్యాయాల పై మహిళలు పోరాడి నప్పుడు మహిళ ఆత్మ గౌరవానికి విలువ ఉంటుందన్నారు. ప్రతి మహిళ చైతన్యమై అన్యాయాలపై తిరుగుబాటు చేసిననాడు మహిళల ఆత్మ గౌరవానికి విలువలు ఉంటాయని, అప్పటి వరకు పోరాట పటిమను కొనసాగిస్తూనే ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య మండల కార్యదర్శి బోడ కాంతి, ముకుంద, బుల్లీ, నాగలక్ష్మి, రేణుక, నాగమణి, గురవమ్మ, జ్యోతి, అచ్చమ్మ, సమీరా, లక్ష్మి, ఉమ, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

17 నుండి 19 వరకు ఆలయ ధ్వజ స్థంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గోపనపల్లిలో ఉన్న ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీదూడల మల్లికార్జున స్వామి ఆలయ ధ్వజ స్తంభం మహా ప్రతిష్టాపన కార్యక్రమాలు ఈ నెల 15 నుండి 19 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు. ఈకార్యక్రమాల్లో భాగంగా 15న గ్రామ దేవతల పూజ, శిలా మూర్తుల అభిషేకం, గ్రామోత్సవం 16న ద్వార తోరణ ధ్వజ స్తంభ ఆరాధన, క్షీరాదివాసం, జలాదివాసం, 17న శిలామూర్తుల ప్రతిష్టలు, ధ్వజ స్తంభ ప్రతిష్ట, 18న ఎల్లమ్మ తల్లికి వనబోనాల సమర్పణ, 19న స్వామివారి దర్శనాలు, నివేదన, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆలయ రాయపర్తి రామాలయం సన్నూరు వెకటేశ్వరస్వామి వారి దేవస్థానం ప్రధాన అర్చకులు ఆరుట్ల వేంకట రంగాచార్యస్వామి తెలిపారు. మండలం లోని అన్ని గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.

- శ్రీదూడల మల్లికార్జున స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి విరాళాలు

మండలంలోని గోపనపల్లి లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీదూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృధి పునర్నిర్మాణంలో భాగంగా శ్రీదూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కమిటీకి శంభునిపేట వాస్తవ్యులు కీ.శే మంద వరలక్ష్మి జ్ఞాపకార్థం వారి అల్లుడు కుతూరు ఐత చందర్- రాజమణి దంపతులు ఆలయ పునర్నిర్మాణానికి రూ.5,116లు విరాళంగా అందజేశారు. అలాగే మండలంలోని గోపనపల్లి కి చెందిన బాషిపాక దేవేందర్-రజిత, రమేష్ మమతలు విరాళంగా రూ.5,116, అలాగే అదే గ్రామానికి చెందిన గుండమాల భద్రయ్య-స్వప్న దంపతులు ఆలయ పునర్నిర్మాణానికి రూ. 5,116లు విరాళంగా అందజేశారు. అలాగే నెక్కొండ మండలంలోని అప్పలరావుపేట కు చెందిన మాలి యుగేంధర్- సంధ్య దంపతులు 50 కేజీల బియ్యం అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.

ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

- నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్

నవతెలంగాణ-పరకాల



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాల మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్నారని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డిల ఆదేశాల మేరకు పరకాల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా ఆడబిడ్డలకు శుభాకాంక్షలు తెలుపుతూ పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు, రోగులకు,ఆశా వర్కర్లకు పండ్లు పంపిణీ చేసారు. అనంతరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలందరికీ సోదరుడిగా అండగా ఉంటూ ప్రజాపాలన అందిస్తున్నారని కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు మచ్చ రాజేష్, ప్రధాన ప్రధానకార్యదర్శులు అల్లం శ్రీరామ్, కె.శ్రావణ్, కె.రాజు, పరకాల మండల అధ్యక్షుడు దొమ్మటి కృష్ణకాంత్, నడికుడ మండల అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, ఆత్మకూర్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్, మండల ఉపాధ్యక్షులు సిలువేరు రాఘవ, దొగ్గేల వినయ్, ప్రధానకార్యదర్శి, కార్యదర్శి సిలువేరు వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు మచ్చ సుమన్, బొచ్చు జెమిని, మర్రి క్రాంతి, మంద వెంకటేష్, గాజుల నాగరాజు, సిలువేరు భాను, సాయి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలి

- మండల కాంగ్రెస్ శ్రేణుల పిలుపు

నవతెలంగాణ-వేలేరు



ఈనెల 16న స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో జరిగే ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయడ ంకోసం స్థానిక శాసన సభ్యులు మాజీ ఉప ముఖ్యమంత్రి, కడియం శ్రీహరి ఆదేశానుసారం వేలేరు మండలంలోని కమ్మరిపేట, చింతలతండా, శాలపల్లి, గొల్లకృష్ణంపల్లి, బండతండా, లోక్యతండా గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి సంపత్, కాంగ్రెస్ మండల సమన్వయ కమిటీల ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈసమావేశాల్లో ప్రతి గ్రామంలో ఇన్‌ఛార్జ్‌లను నియమించారు. అనంతరం మండల పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి ఒక్కో బూత్ కు 150మందికి తగ్గకుండా బహిరంగ సభకు వచ్చేలా చూడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భారీగా జన సమీకరణతో వెళ్లి ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయపురి మల్లికార్జున్, మురావత్ లక్ష్మణ్‌నాయక్, బిల్లా యాదగిరి, గోదేల రాజిరెడ్డి, సద్దాం హుస్సేన్, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాలవికాస ఆధ్వర్యంలో.. మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తొర్రూర్

బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మానస, డాక్టర్ వెన్నెల, బాల వికాస సేవ సంస్థలో చురుకుగా విధులు నిర్వహించిన సభ్యులకు శాలువాలతో సత్కరించారు. అనంతరం బాలవికాస ప్రతినిధి జ్యోతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళల అభివృద్ధి కోసం కషి చేస్తున్న బాల వికాస సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ జయమణి, బాలవికాస మెయిన్ కో-ఆర్డినేటర్ మద్దెల రమ, ప్రతినిధులు జె.శైలజ ఎం.శోభ, ఎం.సరిత, ఆశ వర్కర్లు, కమిటీ లీడర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

